ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
గురువారం 19, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు





# కాంగ్రెస్‌లో జోష్



2లో

- బిఆర్ఎస్‌లో నైరాశ్యం...
- వికసించని కమలం...
- కమ్యూనిస్టుల్లో అంతర్మధనం
- మున్సిపల్ ఎన్నికలపై వివిధ పార్టీల విశ్లేషణలు..

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు పలు రాజకీయ పార్టీలను అంతర్మదనంలో కి తీసుకువెళ్లాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో జోష్ కనిపిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కారు బోల్తా కొట్టడం తో ఆ పార్టీ నాయకుల్లో,క్యాడర్ లో నైరాష్యం కనిపిస్తుంది. జిల్లాలో బలంగా ఉన్న ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు తమ ఆశించిన స్థాయిలో సీట్లు రాకపోవడంతో కంగుతున్నాయి. ఉభయ జిల్లాలో కమలం పార్టీ ఎక్కడ చెప్పుకోదగ్గ స్థాయిలో వికసించలేదు.. మున్సిపల్ ఫలితాలు కాంగ్రెస్ మినహా మిగిలిన పార్టీలన్నింటినీ కంగు తినిపించాయి.

## ప్రారంభమైన రంజాన్ మాసం

### నెలరోజుల ఉపవాస దీక్షలు

ముస్లింలకు అత్యంత పవిత్రమైన పుణ్యదాయక మాసం రంజాన్ నేటి నుండి ప్రారంభం కానుంది. జిల్లా వ్యాప్తంగా ముస్లింలు నెలరోజుల ఉపవాస దీక్షలకు సిద్ధమయ్యారు. జీవన ప్రయాణంలో తెలిసీ తెలియక చేసిన తప్పులకు క్షమాభిక్ష కోరుతూ, ఆత్మశుద్ధి సాధిస్తూ భక్తిభావంతో రంజాన్ పవిత్ర మాసాన్ని ఆచరిస్తారు. రంజాన్ కేవలం ఉపవాసాల కాలమే కాకుండా, మనిషి ఆత్మోన్నతికి మార్గం చూపే ఆధ్యాత్మిక సాధనగా ముస్లింలు భావిస్తారు.

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త



2లో



2లో

## భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నేషనల్ హైవే ప్రాజెక్ట్ పనుల భూసేకరణ పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

## ఒడిశా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా గోవుల తరలింపు

- భద్రాచలం వద్ద కంటైనర్‌లో పట్టుబడ్డ 80 గోవులు
- ఐదుగురి అరెస్టుగోవులను పాల్వంచ గోశాలకు తరలింపు

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త: ఒడిశా రాష్ట్రం నుంచి భద్రాచలం మీదుగా హైదరాబాద్‌కు తరలిస్తున్న 80 గోవులతో ఉన్న కంటైనర్‌ను బుధవారం భద్రాచలం పోలీసులు పట్టుకున్నారు. స్థానిక చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా కంటైనర్‌ను గుర్తించి దానిని పరిశీలించగా గోవులు ఉండటంతో ఆ కంటైనర్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించి తనిఖీలు నిర్వహించగా అందులో 80 గోవులను ఒక దానితో ఒకటి కుక్కి ఊపిరి ఆడకుండా ఉండటంను పోలీసులు దీంతో ఆ గోవులను పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు తరలిచారు.



2లో

# కాంగ్రెస్‌లో జోష్

## బిఆర్ఎస్‌లో నైరాశ్యం... వికసించని కమలం...

## కమ్యూనిస్టుల్లో అంతర్మదనం

## మున్సిపల్ ఎన్నికలపై వివిధ పార్టీల విశ్లేషణలు..

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు పలు రాజకీయ పార్టీలను అంతర్మదనంలో కి తీసుకువెళ్లాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో జోష్ కనిపిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కారు బోల్తా కొట్టడం తో ఆ పార్టీ నాయకుల్లో,క్యాడర్ లో నైరాష్యం కనిపిస్తుంది. జిల్లాలో బలంగా ఉన్న ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు తమ ఆశించిన స్థాయిలో సీట్లు రాకపోవడంతో కంగుతున్నాయి. ఉభయ జిల్లాలో కమలం పార్టీ ఎక్కడ చెప్పుకోదగ్గ స్థాయిలో వికసించలేదు.. మున్సిపల్ ఫలితాలు కాంగ్రెస్ మినహా మిగిలిన పార్టీలన్నింటినీ కంగుతినిపించాయి. ఖమ్మం జిల్లాలోని 5 మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇల్లందు, అశ్వారావుపేట, మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా కొత్తగూడెం కార్పొరేషన్ లో మాత్రం సిపిఐ కాంగ్రెస్ చర్య రెండున్నర సంవత్సరాలు మేయర్ పదవి తీసుకునేలా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నిర్ణయంతో రెండు పార్టీలు నాయకులు సంతృప్తిగా ఉన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్లుబట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు తో పాటు ఆ పార్టీకి చెందిన శాసనసభ్యులు పక్కా ప్రణాళికతో మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నారు. గెలుపు గుర్రాలకు అవకాశం ఇచ్చి పు ర పీఠాలను దక్కించుకున్నారు.ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని ఏడు మున్సిపాలిటీల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. దీంతో ఉభయ జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది . ఈ దూకుడు రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలపై ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే ఉత్సాహంతో జరగబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అత్యధిక స్థానాలను కైవసం చేసుకునే అవకాశం ఉంది.....

### బోల్తా కొట్టిన బిఆర్ఎస్ కారు...

అవిభక్త ఖమ్మం జిల్లాలోని 7 మున్సిపాలిటీలు,కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీని పూర్తి నైరాశ్యంలో పడేశాయి. గత మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం మున్సిపాలిటీలను గెలుచుకున్న ఆ పార్టీ ఇప్పుడు జరిగిన ఎన్నికల్లో ఎక్కడ చైర్మన్, వైస్ చైర్మన్ గెలవకపోవడంతో ఆ పార్టీ క్యాడర్ లో నైరాష్టం కనిపిస్తుంది. ముఖ్యంగా ఏదులాపురం మున్సిపాలిటీలో దాదాపు 10 కౌన్సిలర్ స్థానాలను గెలుచుకుంటామని ధీమాగా ఉన్న ఆ పార్టీకి ఓటర్లు కేవలం 2 స్థానాలతోనే సరిపెట్టారు. ఈ ఫలితాలు ఆ పార్టీ నాయకత్వంపై తీవ్రమైన ప్రభావం చూపాయి. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధు, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం చేసినప్పటికీ ఓటర్లు వారిని ఆదరించలేదు. ఈ ఫలితాల వలన మిగిలిన ప్రాంతాలలోని క్యాడర్ సైతం నిరుత్సాహంగా ఉన్నారు. అదేవిధంగా మధిర, సత్తుపల్లి లో కూడా ఆ పార్టీ నాయకులు ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. వైరా లో మాత్రం ఆ పార్టీ ఊహించిన మేరకు గెలవ గలిగింది.కల్లూరులో కూడా బి ఆర్ఎస్ కు అనుకూలమైన వాతావరణం ఉందని ఎన్నికల ముందు వరకు



ప్రచారం జరిగినప్పటికీ ఫలితాలు వెల్లడైన తర్వాత అక్కడ కూడా ఆ పార్టీని ఆశించిన స్థాయిలో ప్రజలు ఆదరించలేదని ఫలితాలు స్పష్టం చేశాయి.మొత్తం మీద ఖమ్మం జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు ఫలితాలు ఆ పార్టీని కుదేలు చేశాయి. ఇకపోతే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలలో వెల్లడైన ఫలితాలలో బిఆర్ఎస్ కు నామమాత్రంగానే సీట్లు దక్కాయి కొత్తగూడెం కార్పొరేషన్ లో మాత్రమే 8 మంది కార్పొరేటర్లను మాత్రమే ఆ పార్టీ కైవసం చేసుకుంది.ఇక్కడ కూడా ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యేలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎన్నికల్లో పనిచేసినప్పటికీ ప్రజలు అధికార కాంగ్రెస్ వైపే మొగ్గుచూపారే తప్ప బి ఆర్ఎస్ ను ఆదరించలేదనేది ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి.....

### అంతర్మదనంలో కమ్యూనిస్టులు...

మున్సిపల్ ఫలితాలు సిపిఐ, సిపిఎం పార్టీలను అంతర్మదంలోకి నెట్టాయి. సిపిఐ కొత్తగూడెం కార్పొరేషన్ లో మినహా మరి ఎక్కడ చెప్పుకోగిన తగిన స్థాయిలో ఫలితాలను రాబట్టుకోలేకపోయింది. ఆ పార్టీకి ఎక్కువ బలం ఉన్న ఏ దులాపురం మున్సిపాలిటీలో 3 కౌన్సిలర్ స్థానాలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గతంలో ఎదులాపురం గ్రామపంచాయతీలో ఏకచత్రాధిపత్యం వహించిన సిపిఐ కి ప్రస్తుతం జరిగిన మున్సిపల్ ఫలితాలు నిరాశను కల్పించాయి. ఏదులాపురం గ్రామంలోనే సిపిఎం అభ్యర్థి గెలవడం, అది కూడా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సొంత గ్రామం కావడం ఆ పార్టీకి నష్టం వాటిలినట్లుగా పరిశీలకులు భావిస్తున్నారు. సిపిఐ మరో రాష్ట్ర నాయకుడు మహమ్మద్ మోలానా సొంత గ్రామమైన ముత్తగూడెంలో కూడా సిపిఐ గెలవకపోవడం అక్కడ కాంగ్రెస్ మద్దతుతో సిపిఎం గెలవడం ఆ పార్టీని మరింత ఇబ్బందుల్లోకి నెట్టింది.ఇది ఇలా ఉండగా సిపిఎం పార్టీ బిఆర్ఎస్ తో కలిసి ఈ మున్సిపాలిటీలో పోటీ చేసిన విషయం విధితమే. ఆ పార్టీ నాయకులు కూడా మొత్తం క్యాడర్ ను ఎదులాపురం పైనే కేటాయించి పనిచేసినప్పటికీ కేవలం 2 కౌన్సిలర్ స్థానాలనే గెలుచుకుంది. ముఖ్యంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం సొంత గ్రామమైన తెల్దారుపల్లిలో గల 3 వార్డులను కాంగ్రెస్ గెలుచుకోవడం సంచలనమైంది. ఈ మున్సిపల్ ఫలితాలు ఉబయ కమ్యూనిస్టు పార్టీలను తీవ్రంగా కలిశి వేశాయి. మిగిలిన మున్సిపాలిటీలలో మధిర, ఇల్లందు,కొత్తగూడెం లో కూడా ఎర్రజెండా పార్టీలను ప్రజలు వారు ఊహించుకున్న స్థాయిలో ఆదరించలేదు. ఈ ఫలితాలపై పై ఆ రెండు పార్టీల అగ్ర నాయకులు మరింత లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉందని కిందిస్థాయి క్యాడర్ కోరుకుంటున్నారు. ఉబయ ఖమ్మం జిల్లాలో నామమాత్రంగా ఉన్న భారతీయ జనతా పార్టీ 8 మున్సిపాలిటీలలో పోటీ చేసి కేవలం 2 వార్డులు మాత్రమే గెలుచుకుంది. ఆ పార్టీ ఈ రెండు జిల్లాల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. మొత్తం మీద మున్సిపల్ ఫలితాల పై అన్ని రాజకీయ పార్టీలు విశ్లేషించాల్సిన అవసరం ఉన్నది.అది జరిగితేనే రానున్న ఎన్నికల్లో ఆయా పార్టీలు ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రంజాన్ మాసం ప్రారంభం

## నెలరోజుల ఉపవాస దీక్షలు

**ఖమ్మంరూరల్ ,ప్రభాతవార్త:** ముస్లింలకు అత్యంత పవిత్రమైన పుణ్యదాయక మాసం రంజాన్ నేటి నుండి ప్రారంభం కానుంది. జిల్లా వ్యాప్తంగా ముస్లింలు నెలరోజుల ఉపవాస దీక్షలకు సిద్ధమయ్యారు. జీవన ప్రయాణంలో తెలిసీ తెలియక చేసిన తప్పులకు క్షమాభిక్ష కోరుతూ, ఆత్మశుద్ధి సాధిస్తూ భక్తిభావంతో రంజాన్ పవిత్ర మాసాన్ని ఆచరిస్తారు. రంజాన్ కేవలం ఉపవాసాల కాలమే కాకుండా, మనిషి ఆత్మోన్నతికి మార్గం చూపే ఆధ్యాత్మిక సాధనగా ముస్లింలు భావిస్తారు.

### రంజాన్ ప్రత్యేకత :

ఇస్లాం మతంలో రంజాన్ నెలకు విశేష ప్రాధాన్యం ఉంది. ఇస్లాం మతానికి మూలాధారమైన పవిత్ర ఖురాన్ ఈ మాసంలోనే అవతరించిందని విశ్వసిస్తారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరిస్తూ శరీరం, మనసు, ఆత్మను పవిత్రం చేసుకోవడం ప్రధాన లక్ష్యం. అరబ్బీ పదమైన ˇరమ్జ్‌కు ˇదహనమ్ అనే అర్థం ఉండగా, ఉపవాసాల ద్వారా పాపాలు దహించుకుపోతాయని మత పెద్దలు చెబుతారు.

### షబ్-ఏ-ఖద్ర్ మహిమ :

రంజాన్ మాసంలో వచ్చే పవిత్ర రాత్రిని షబ్-ఏ-ఖద్ర్ లేదా లైలతుల్ ఖద్ర్‌గా పిలుస్తారు. వేరే నెలల పూజల కంటే శ్రేష్ఠమైన రాత్రిగా భావిస్తారు. రాత్రి ప్రత్యేక నమాజులు, ఖురాన్ పఠనం, దైవ స్మరణతో మసీదులు కిటకిటలా డనున్నాయి. భక్తులు రాత్రంతా ప్రార్థనలు చేస్తూ దైవ కృపను కోరుకుంటారు.

### సహేరి - ఇఫ్తార్ సంప్రదాయం :

సూర్యోదయానికి ముందు తీసుకునే ఆహారాన్ని సహేరి అంటారు. ఇది ఉపవాసానికి శక్తినిస్తుంది. సూర్యాస్తమయం అనంతరం ఉపవాసం విరమించ ˇడాన్ని ఇఫ్తార్ అంటారు. ఖర్జూరం, నీటితో ఉపవాసం ముగించడం సంప్రదాయం. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఇఫ్తార్ చేసుకోవడం ద్వారా ఐక్యత, సోదరభావం పెంపొందుతుంది.

### తరావీ ప్రార్థనలు

రంజాన్ మాసంలో నిర్వహించే తరావీ నమాజులకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ప్రతి రాత్రి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఖురాన్ పఠనం చేస్తారు. దీని ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని మతపెద్దలు పేర్కొంటు న్నారు.

### జకాత్, ఫిత్రా - దానధర్మాల ప్రాముఖ్యత :

రంజాన్ మాసంలో జకాత్, ఫిత్రా చెల్లించడం ముస్లింలకు విధిగా ఉంటుంది. సంపాదనలో భాగాన్ని పేదలకు అందించడం ద్వారా సామాజిక సమానత్వం, పరస్పర సహకారం పెరుగుతుంది. పండుగ నమాజ్‌కు ముందు ఫిత్రా చెల్లించడం ఆనవాయితీ. దానధర్మాల ద్వారా సమాజంలో మానవత్వం, సేవాభావం పెంపొందుతాయి. రంజాన్ మాసం మనిషిలో క్రమశిక్షణ, సహనం, దాతృత్వం, భక్తి వంటి విలువలను పెంపొందిస్తుంది. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సహజీవన స్ఫూర్తిని బలపరుస్తూ ఈ పవిత్ర మాసం మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తోంది.



# భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## నేషనల్ హైవే ప్రాజెక్ట్ పనుల భూసేకరణ పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త:** నేషనల్ హైవే ప్రాజెక్ట్ ల పూర్తికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నేషనల్ హైవే ప్రాజెక్ట్ పురోగతిపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ధాంసలాపురం ఎంట్రీ, ఎక్జిట్ భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. 1.38 ఎకరాల భూసేకరణ కు ప్రక్రియ పూర్తి చేసి, భూమి అప్పగించాలన్నారు. అదనపు భూసేకరణ కు సంబంధించి ప్రిలిమినరీ నోటిఫికేషన్ పబ్లిష్ చేసినట్లు, పిడి ప్రక్రియ ప్రాసెస్ లో ఉన్నట్లు తెలిపారు. మార్చి 15కల్లా పనులు పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.నాగపూర్అమరావతి నేషనల్ హైవే ఖమ్మం విజయవాడ ప్యాకేజి1కు సంబంధించి కొనిజర్ల మండలం గోపతి, బోనకల్ మండలం చిన్నబీరవెల్లి గ్రామాల్లో భూమి స్వాధీనానికి చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మంవిజయవాడ ప్యాకేజి2 కు సంబంధించి మధిర, ఎర్రుపాలెం లలో మిషన్ భగీరథ, అటవీశాఖ లతో స్ట్రక్చర్ ల వాల్యుయేషన్ పూర్తి చేసినట్లు, ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలన్నారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం గ్రామం, మధిర మండలం నిదానపురం గ్రామాల్లో భూ స్వాధీనానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కేబుల్ బ్రిడ్జ్ భూసేకరణ కు సంబంధించి అవార్డ్ మొత్తాన్ని డిపాజిట్ చేయాలని అన్నారు. వీధివ్యాపారులకు వెండర్ జోన్ ఏర్పాటుచేయాలని కలెక్టర్ అన్నారు. రోడ్డు భద్రత క్రింద గుర్తించిన 17 జంక్షన్లలో చేపట్టిన భద్రతా చర్యలు నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. పనులకు ముందు, పనుల పూర్తి టర్వ్కాఅత డాక్యుమెంట్ చేసి సమర్పించాలన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, నేషనల్ హైవే పిడి దివ్య, తహశీల్దార్లు సైదులు, రమాదేవి, అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా గోవుల తరలింపు

## - భద్రాచలం వద్ద కంటైనర్‌లో పట్టుబడ్డ 80 గోవులు

## - ఐదుగురి అరెస్టుగోవులను పాల్వంచ గోశాలకు తరలింపు

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:** ఒడిశా రాష్ట్రం నుంచి భద్రాచలం మీదుగా హైదరాబాద్‌కు తరలిస్తున్న 80 గోవులతో ఉన్న కంటైనర్‌ను బుధవారం భద్రాచలం పోలీసులు పట్టుకున్నారు. స్థానిక చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా కంటైనర్‌ను గుర్తించి దానిని పరిశీలించగా గోవులు ఉండటంతో ఆ కంటైనర్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించి తనిఖీలు నిర్వహించగా అందులో 80 గోవులను ఒక దానితో ఒకటి కుక్కి ఊపిరి ఆడకుండా ఉండటంను పోలీసులు దీంతో ఆ గోవులను పాల్వంచలోని అన్నపూర్ణ గోశాలకు తరలిచారు. అలాగే కంటైనర్‌లో ఉన్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని పూర్తి వివరాలు పోలీసులు సేకరిస్తున్నారు. నిందితులపై కేసు నమోదు చేస్తామని భద్రాచలం సీఐ నాగరాజు తెలిపారు. అలాగే గోవుల తరలింపు చట్ట విరుద్ధమని గోవుల తరలింపుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నాగరాజు తెలిపారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

టేకులపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో టేకులపల్లి మండల లచ్చ తండా గ్రామానికి చెందిన భూక్యా బాలాజీ కు ఇల్లందు స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ టి. ఇంద్ర రెండు రోజుల సాధారణ జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానా విధించినట్లు టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ తెలిపారు. సిబ్బంది నవీన్, రమేష్ పాల్గొన్నారు.

## భారీ వాహనం ఢీకొని దుప్పి మృతి

రుద్రంపూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:



జాతీయ రహదారిని దాటుతున్న క్రమంలో భారీ వాహనం ఢీకొని అడవి దుప్పి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్ సి ఎస్ పి కి బొగ్గును అన్లోడ్ చేయడానికి లారీలు వచ్చే మార్గంలో విజయవాడ జగదల్పూర్ జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని దుప్పి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది. స్థానికులు ఈ విషయాన్ని అటవీ అధికారులకు సమాచారం అందించడంతో సిబ్బంది దుప్పిని స్వాధీనం చేసుకున్నారు.

## గుండె పోటుతో సిపిఎం నాయకుడు మృతి

కొణిజర్ల ఫిబ్రవరి 18 ప్రభాత వార్త:

గుండె పోటుతో సిపిఎం నాయకుడు మృతి చెందిన విషాద కర ఘటన మండల పరిధిలో కొత్తకాచారం గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తకాచారం గ్రామానికి చెందిన సిపియం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కామ్రేడ్ కల్వకొన్ల రామారావు మంగళవారం రాత్రి సమయంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా గుండెపోటుకు గురై నిముషాల వ్యవదిలోనే ఆకస్మికంగా మరణించినారని, హాస్పిటల్కి తీసుకొని వెళ్లే సమయం కూడా లేకుండా మరణం దాపరించి తిరిగిరాని లోకాలకు వెళ్లినాడని చెప్తూ కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరును చుసిన వారు కూడా కంతతడి పెట్టారు.విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ పలువురు నాయకులు, మృతి చెందిన అమరజీవి కామ్రేడ్ రామారావు భౌతిక దేహంపై, వైరా డివిజన్ సిపిఎం కార్యదర్శి భూక్యా వీరభద్రం పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఒక ఆదర్శ కమ్యూనిస్టుని కోల్పోవడం బాధాకరం,పార్టీకి తీరని లోటని తెలిపిన అయన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల క్రిష్ణయ్య, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ,చెరుకుమల్లి కుటుంబరావు,బోయినపల్లి శ్రీను, తాత పద్మ,జోనేబోయిన అంజయ్య, ఉపెర్ల రమేష్,బండారుపల్లి వెంకటయ్య, యాళ్లమంది రామకృష్ణ, లింగాల కరుణాకర్ ఉన్నారు.



## ప్రతిభ పరీక్షలో సత్తా చాటిన గొర్లవీడు విద్యార్థులు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:



ఫిజికల్ సైన్స్ మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ , ద్వితీయ స్థానాలలో గొర్లవీడు విద్యార్థులు వరుణ్ తేజ మరియు గీతిక కైవసం చేసుకోవడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి దేవా నాయక్ తెలిపారు . ఫీజికల్ సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ప్రతిభ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం శాస్త్రీయమైన ఆలోచనలు పెంపొంది భవిష్యత్ కాలంలో శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే అవకాశం ఇలాంటి ప్రతిభా పరీక్షల వల్ల ఏర్పడుతుందని కాబట్టి ప్రతి విషయనిపుణులు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించాలని కోరారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిఈబీ సెక్రెటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందజేయబడుతుందని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఉపయోగించుకుంటూ విద్యాభివృద్ధి ద్వారానే సమాజాభివృద్ధి జరుగుతుంది కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులను ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు, ఈ కార్యక్రమములో మండల ఇంచార్జి ఈశ్వరి , శ్రీనివాస్ , ఉపాధ్యాయులు సుభాకర్ రెడ్డి , కవిత , రవీందర్ తదితరులు పాల్గొన్నారు..



## మృత కుటుంబాలకు సరుకుల పంపిణీ

భూపాలపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

హెల్పింగ్ హ్యాండ్ టీం గొర్లవేడు ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలకు నిత్యవసర సరుకులను హెల్పింగ్ హ్యాండ్ టీం సభ్యులు చిదురాల రవితేజ, బొమ్మనేని అశోక్, చిదురాల రవి వర్మ, శివరాత్రి వేణు, శిరుపా లక్షీ క్మనారాయణ, చిదురాల ఆనందం, గోపు శ్రీధర్, శ్రీకాంత్, శివ, రత్నాకర్ తదితరు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులకు హాజరైన వారికి ఓడి చెల్లింపు

భూపాలపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో విధులకు హాజరైన సింగరేణి ఉద్యోగులకు ఆన్ డ్యూటీ చెల్లించుటకు సింగరేణి యాజమాన్యం అంగీకారం తెలిపిందని ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి రాజేందర్, భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి వెల్లడించారు. ఎన్నికల విధులకు హాజరైన సింగరేణి ఉద్యోగులకు గత ప్రభుత్వ హయాంలో ఆన్ డ్యూటీ చెల్లించాలని కోరినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఈ విషయంలో ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సింగరేణి ఉన్నతాధికారులను కలసి విధులకు హాజరైన సింగరేణి ఉద్యోగులకు ఆన్ డ్యూటీ చెల్లించాలని కోరడంతో సానుకూలంగా స్పందించి చెల్లించుటకు అంగీకారం తెలిపిందని వారు వెల్లడించారు. సింగరేణి ఉద్యోగులకు ఓడి మాస్టర్ చెల్లించుటకు కృషి చేసిన జన ప్రసాదు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చర్ కమిటీ మెంబర్ షేక్ హుస్సేన్ చర్చలు పాల్గొన్నారు.




## షాదిఖానా మస్జిద్ లను సందర్శించిన బీఎండబ్ల్యూఓ

కారేపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త



సింగరేణి మండల కేంద్రంలో గల షాదిఖానా మస్జిద్ ఈద్గా ఖబరస్తాన్ లను, జిల్లా వెల్ఫర్ ఆఫీసర్ ఎండీ ముజాహిద్ బుధవారం సందర్శించారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా వాటికి కావలసిన వసతులు విషయమై ఆరా తీశారు. వాటి పరిసరాల్లో, బ్లీచింగ్ పౌడర్, లైటింగ్, పరిసర ప్రాంతాల్లో ఉన్న పిచ్చి చెట్లను తొలగించే విషయంలో ఎంపీడీవో తో చరవణిలో మాట్లాడారు. స్పందించిన ఎంపీడీవో మండలంలోని మస్జిద్ లు, ఖబరస్తాన్ లు, ఈద్గా లు ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచులకు, కార్యదర్శులకు సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు .. ఈ సందర్భంగా ఎండీ ముజాహిద్ తో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు), మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, మాజీ షాది ఖానా ఛైర్మెన్ షేక్ షఫీ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, సింగరేణి పంచాయతీ 5 వ వార్డు సభ్యులు ఎండీ యాకుబ్ అలీ, రేషన్ డీలర్ షేక్ అబ్దుల్ మతీన్, షేక్ మీరా (టెంట్ హౌస్) తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడి మృతి

ఇల్లందుఅర్బన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:



ఇల్లందు మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న కొమరయ్య గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. విధుల్లో చురుగ్గా పనిచేస్తూ బాధ్యతగా పారిశుద్ధ్య కార్మికుడిగా పేరుగాంచిన కొమరయ్య మృతి అందరికీ విస్మయానికి గురిచేసింది. కొమురయ్య మృతితో కార్మిక సంఘాలు తోటి కార్మికులు మున్సిపల్ సిబ్బంది సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

పెనుబల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

పైనుబల్లి మండలం లంకపల్లి గ్రామ శివారు అడవిలో బుధవారం పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు ఏఎస్ఐ తన సిబ్బందితో లంకపల్లి కుక్కల గుట్ట సమీపంలో అడవిలో పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకోవాలని ప్రయత్నించగా అందులో కొంతమంది అక్కడి నుండి పారిపోగా మిగిలిన నలుగురు వ్యక్తులను అదుపులోని తీసుకొని వారి వద్ద నుండి ఐదు మోటర్ సైకిళ్ళు, రూ. 18700/ నగదు, 52 పేక ముక్కలను పంచుల సమక్షంలో స్వాధీన పరచుకొని పంచనామా నిర్వహించి ముద్దాయిలను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భద్రాద్రిలో సీపీఎంను మరింతగా బలోపేతం చేస్తాం

**- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్**

భద్రాచలం, క్రైమ్‌ప్రభాతవార్త:

భద్రాచలంలోన సీపీఎంను మరింతగా బలోపేతం చేస్తామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. భద్రాచలంలో బుధవారం ఐద్వా నాయకురాలు బండారు తులసి 9వ వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ సామాన్యమైన కార్యకర్తగా ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని, సంక్రాంతి ముగ్గుల పోటీలు బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహణలో చురుకైన పాత్ర పోషించే వారిని పార్టీ పట్ల పూర్తి విశ్వాసంతో బండారు తులసి పని చేశారని అన్నారు. తులసి మరణం తీరని లోటు అని అన్నారు. భద్రాచలం పట్టణంలో పార్టీని మరింతగా విస్తరించాలని కోరారు. మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా



మార్చి ఒకటి నుండి 20 వరకు దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు శ్రీమతి నాదెండ్ల లీలావతి, నకరికంటి నాగరాజు కొలగాని రమేష్, కోరాడ శ్రీనివాస్ ఎస్ డి ఫిరోజ్ అహ్మద్, జి జీవనజ్యోతి, డి కనక శ్రీ, ఎస్ భూపేందర్, పార్టీ సీనియర్ నాయకులు బీబీజి తిలక్ పాల్గొన్నారు.

# కార్పొరేటు స్థాయిలో విద్యార్థులను తీర్చి తీర్చిదిద్దుతున్న బ్రిలియంట్

**- జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన బ్రిలియంట్ విద్యార్థి**

**- అభినందనలు తెలిపిన చైర్మన్ డా.బిఎన్ఆర్**

**సారపాక, ప్రభాతవార్త:** కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న బ్రిలియంట్ విద్యాసంస్థ అని మరోసారి జెఈఈ మెయిన్స్ లో డివిజన్ స్థాయి అగ్రగామిగా కళాశాలకు చెందిన జయంత్ రెడ్డి 95.98 పర్సంటేజ్ తో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల చైర్మన్ బిఎన్ఆర్, ప్రిన్సిపల్ కార్తికేయ లు అభినందించారు. ఈ సందర్భంగా బి ఎన్ ఆర్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు జాతీయస్థాయిలో



అన్ని పోటీ పరీక్షలలో విజయం సాధించేలా అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్య అందిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం కూడా తమ విద్యార్థులు డివిజన్ స్థాయి మార్కులు సాధించారని పేర్కొన్నారు.

# జీవితంలో మలుపు తిప్పేది ఇంటర్ విద్యే

**- కష్టపడి కాదు ఇష్టపడి చదవండి**

**- జునియర్ కళాశాల వార్సికోత్సవంలో ఎమ్మెల్యే వెంకట్రావు**

చర్ల , పిబ్రవరి 18,( ప్రభాతవార్త ) :



విద్యార్థుల జీవితాన్ని అనుకున్న ఉన్నత లక్ష్యాలు అధిరోహించాలంటే అందుకు ఇంటర్ విద్యే దిశా నిర్దేశం చేస్తుందని తాము ఎంచుకున్న లక్షాలను సాధించాలంటే కష్టపడి కాకుండా ఇష్టంతో చదువుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు.భుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల 49 వ వార్షికోత్సవ సభలో ఆయన ప్రసంగించారు.విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఇంటర్మీడియట్ ఓ వారధిగా పనిచేస్తుందన్నారు. నిత్యం తల్లిదండ్రుల కష్టాలను గుర్తు చేసుకుంటూ కష్టపడి చదివితేనే లక్ష్య సిద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయాలను అనుగుణంగా తీసుకొని ప్రతి విద్యార్థి అడుగులు



వేయాలన్నారు.క్రమశిక్షణ లేని విద్య చుక్కాని లేని నావ వంటిదన్నారు. తాను చిన్ననాటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో నే చదివి ఈ స్థాయికి వచ్చానన్నారు. రోజుకి 17 గంటలు చదివి డాక్టర్ అయ్యానన్నారు.కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ కళాశాలలో విద్య అందుతోంది అన్నారు.డబ్బు ఉంటేనే చదువు వస్తుంది అనేది పూర్తి అవస్తమని అన్నారు. ఆర్థికంగా ఉన్నా లేకున్నా చదవాలని సంకల్పం ఉంటే చాలు అన్నారు.ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.చదువు అంటే తనకు ఎంతో ఇష్టమని ఎంత చదివినా ఇంకా చదవాలనే ఆకాంక్ష ఉండేదని చేపట్టిన వృత్తిలో ఎందరికో ప్రాణాదానం చేసానని అసంతృప్త మాటలతో చెప్పలేనిది అని అన్నారు.ఆర్థికంగా బాగా ఉన్నా నిత్యం నా పిల్లలకు బాగా చదువుకోవాలని చదువుకుంటేనే అభివృద్ధి చెందుతారని చెప్తానని అన్నారు.అనంతరం పలువురు ప్రసంగించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి వెంకటేశ్వర రావు సర్పంచ్ పూజారి సామ్రాజ్యం ఉప సర్పంచి కృష్ణార్జునరావు, సులోచనా రాణి ఎంపీడీవో ఈదయ్య ఎంఈఓ పివి రమణ దుమ్ముగూడెం జునియర్ కళశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి,అధ్యాపకులు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# పర్ణశాల హుండీ లెక్కింపు

**- హుండీ ఆదాయం 15,27,974 రూపాయలు**

దుమ్ముగూడెం . ప్రభాతవార్త :




దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది భద్రాచలం దేవస్థానం ఈవో దామోదర్ రావు సమక్షంలో పర్ణశాల హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు హుండీ ఆదాయం 15,27,974 రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు గత సంవత్సరం జూన్ 7వ తేదీ న హుండీ



లెక్కించారు అప్పటినుండి ఈరోజు వరకు ఉండిలో ఆదాయం లెక్కించినట్లు వారు తెలిపారు.

**- ప్రసాదం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

పర్ణశాలలో ప్రసాద పథకం ద్వారా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భద్రాచలం దేవస్థానం ఈవో దామోదర్ రావు సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు వచ్చే శ్రీరామనవమి కల్లా పనులను పూర్తి చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రావణ్ కుమార్ పలువురు దేవాదాయ శాఖ అధికారులు స్వచ్ఛంద సేవ సంస్థ సిబ్బంది పర్ణశాల దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం

భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ముందుగా స్వామి వారిని మేళతాళాల నడుమ నిత్యకల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చి అనంతరం కల్యాణ ప్రక్రియను నిర్వహించారు. కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు.

# నిరంతర సాధనతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యం

**- లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు, మాగంటి రమేష్ బాబు**

**- జేఈఈ మెయిన్స్ విజేతలకు ఘన సత్కారం**

భద్రాచలం, టౌన్ ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధతో నిరంతర పర్యవేక్షణతో పాటు విద్యార్థులతో నిరంతర సాధన చేపించడంతోనే ఉత్తమ ఫలితాలు సాధించగలమని విద్యా సంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు లు అన్నారు. ఇటీవల విడుదలైన జేఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థిని విద్యార్థులను బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాలతో పాటు మెయిన్స్ అడ్వాన్స్ నీట్ ఎంసెట్ తదితర పోటీ పరీక్షలలో సైతం విద్యాసంస్థల విజేతలుగా నిలుస్తున్నాయని అన్నారు. విద్యార్థులలో కలిగే పరీక్ష భయం పోగొట్టేందుకు మంత్లీ టెస్టులతో పాటు వీక్లీ టెస్టులు నిర్వహిస్తూ విద్యార్థులకు పరీక్షా భయం పోగొట్టేందుకు నిరంతర సాధనను అందిస్తున్నామని తెలిపారు. లిటిల్ ఫ్లవర్స్‌లో విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులను కూడా సత్కరించడం ఆనవాయితీగా వస్తుందని ఈ విజయాలకి మూల కారణమైన తల్లితండ్రులను కూడా గౌరవించుకోవడం బాధ్యతగా గుర్తిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్య తల్లిదండ్రులతో పాటు గణిత అధ్యాపకులు ఎండి బషీర్ పాల్గొన్నారు.

# వేబ్రిడ్జితో సింగరేణి భారీ నష్టం..?

**- ఎక్స్లోజివ్ దిగుమతిలో కూడా తేడాలు..**

**- నిరక్ష్యానికి నిలువెత్తు మూల్యం చెల్లించుకున్న సింగరేణి యాజమాన్యం**

**టేకులపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**

కె ఓ సి అధికార యంత్రాంగం నిద్రమత్తు వలన సింగరేణికి భారీ నష్టం వాటిల్లింది. వే బ్రిడ్జిలో తలెత్తిన సాంకేతిక లోపం వలన బొగ్గు ఎగుమతితో పాటు సింగరేణి దిగుమతి చేసుకోవలసిన ఎక్స్లోసివ్ ( పేలుడు పదార్థాలు) కూడా భారీ మొత్తంలో తేడాలు వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో తక్కువ దిగుమతి చేసుకున్న పేలుడు సామ గ్రి కూడా సింగరేణి నగదు చెల్లించినట్లు తెలుస్తుంది. రోజుకు 20టన్నులు దిగుమతి. కోయగూడెం ఓసిలో బ్లాస్టింగ్ కోసం సింగరేణి రోజుకు 20 టన్నుల పేలుడు పదార్థాలను దిగుమతి చేసుకుంటుంది. టన్ను విలువ మార్కెట్లో రూ.45 వేల వరకు ఉంది. బయటి ప్రాంతాల నుంచి వచ్చే పేరు పదార్థాలను కొయిగూడెంలో తూకం వేయాల్సి ఉంటుంది. కాగా కే వయసులోని వే బ్రిడ్జిలో గత అయిదారు నెలలుగా సాంకేతిక సమస్య తలెత్తి ఎక్కువ తూకం చూపిస్తున్న విషయం తెలిసిందే. దీంతో విషయం పసిగట్టిన ఎక్స్లోజివ్ దిగుమతి దారులు తీసుకురావాల్సి న పేలేదుపదార్థా ల కంటే తక్కువ మొత్తంలో తీసుకువచ్చి సింగరేణి వెబ్రిడ్జి కాటా ప్రకారం డబ్బులు తీసుకుంటున్నట్లుగా సమాచారం. గత ఐదు ఆరు నెలలుగా ఇదే వ్యవహారం కొనసాగుతుంది. ఈ లెక్కన చూస్తే సింగరేణికి ఐదారు నెలలుగా కోట్లలో నష్టం వాటిలినట్లుగా జరిగిన వ్యవహారాన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది. బాధ్యులు ఎవరు..? నెలవారీ చాలీవాలని జీతాలతో రోడ్లు ఊడ్చుకునే కార్మికులు, అద్దె వాహనాల డ్రైవర్ల మీద పెత్తనం చేసే కేఓసి అధికారులు ఐదు ఆరు నెలలుగా కేవైసి వే బ్రిడ్జ్ లో తలెత్తిన సాంకేతిక లోపాన్ని తెలిసి కూడా సరిదిద్దకపోవడం వలన కోట్లాది రూపాయలు సింగరేణికి నష్టం వాటిలింది. కె ఓ సి అధికార యంత్రాంగం నిరక్ష ్యం సింగరేణి భారీ నష్టాన్ని తెచ్చిపెట్టి మరణంలో ఎలాంటి సందేహం లేదు. సింగరేణి సిఎండి దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కార్మిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

## గోదావరి పుష్కరాలపై సమీక్షా సమావేశం

**- హాజరైన మహేందర్ జీ. మంగపేట**

**ఫిబ్రవరి18, ప్రభాతవార్త:**



మంగపేట మండలంలో గోదావరి పుష్కరాలపై సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించా రు. ఈ సమావేశానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ మహేందర్ జి గోదావరి పుష్కరాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది, మండల ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గోదావరి పరివాహక ప్రాంతం పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ శంకరయ్య, డి ఈ రవి కుమార్, ఏఈలు వలి మొహమ్మద్, రోహిత్ ఎన్ హెచ్ ఏ ఐ ఏ ఇ రామ్మూర్తి ఎన్ పి డి సి ఎల్ డి ఇ పురుషోత్తం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీ పవన్ మంగపేట తాసిల్దార్ శ్రీ తోట రవీందర్ ఎంపీడీవో భద్రు నాయక్ వ్యవసాయ అధికారి చెరాలు, ఎస్సై టివిఆర్ సూరి, మండల ప్రముఖులు పాల్గొనడం జరిగినది.

## విద్యార్థులు సేవా దృక్పథంతో పని చేయాలి

**- ఎంఈఓ మల్ల**

**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఫిబ్రవరి 18:**

విద్యార్థులు సేవా దృక్పథంతో పనిచేయాలని ఎంఈఓ మల్లయ్య అన్నారు. స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ లో 30 మంది పిల్లలు ఎంపిక చేసి , వారికి కౌశల్ గైడ్స్ నూతన దుస్తులను స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా కోఆర్డినేటర్ గోనె రవీందర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లయ్య మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఆపదలో ఉన్న వారికి చేయూతనందించి ఆదుకోవాలని. దేశ రక్షణ దేశభక్తి పెంచుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సాంబశివరావు, ఉపాధ్యాయులు పద్మశ్రీ జాకీర్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అలవాల శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు

## పీఆర్సీని వెంటనే అమలు చేయాలి..

**-ఎస్ టీయు అధ్యక్షులు ప్రవీణ్..**

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

రాష్ట్రోపాధ్యాయ సంఘం జయశంకర్ జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం స్థానిక సంఘమిత్ర డిగ్రీ కాలేజీ లో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంఘం నుండి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ హాజరు కావడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ..ఉపాధ్యాయ , విద్య రంగ సమస్యలను పరిష్కరించడంలో ఎస్ టీయు ముందుంటుందని తెలిపారు. వెంటనే పీఆర్సీ ని అమలు చేయాలని,గడిచిన ఏడాది కుల గణన చేసిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలని,డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ మాట్లాడుతూ..సమగ్ర శిక్ష ఉద్యోగులు గత సంవత్సరం సమ్మె చేయడం జరిగింది. ఈ సమ్మె కాలానికి జీతం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్ర అదనపు కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం లిమిట్ లెస్ హెల్త్ కార్డ్స్ మంజూరి చేయాలని, రిటైరైన ఉద్యోగులకు బకాయిలను వెంటనే చెల్లించాలని, పీ ఆర్సీ వెంటనే అమలుచేయాలని ఇప్పటికే ఒక పీఆర్సీ కాలం కాలగర్భంలో కలిసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గణేష్ ,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రఘు, రాజమోళి, సదయ్య, జలీల్, శ్యామ్, రమేష్, హెబ్రీ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ టి డబ్ల్యూ టి యు క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రభాతవార్త ఏ టూర్ నాగారం ఫిబ్రవరి 18:**

గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సం ఘ 2026 క్యాలెండర్ ను శ్రీ దబ్బకట్ల జనార్దన్ గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి సమక్షంలోఆవిష్కరించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నలబోయిన కోటయ్య జిల్లా కార్యదర్శి శ్రీ జబ్బ రవి రాష్ట్ర కార్యదర్శి శ్రీ నల్ల బోయిన సమ్మయ్య మహిళ అధ్యక్షురాలు చంద్రకళ మరియు జిల్లా నాయకులు శ్రీ పాయం లక్ష్మణరావు మరియు గొర్ల ప్రకాష్ మరియు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ , మరియు మంకిడి రాజశేఖర్ మరియు ఏటూరు నాగారం మండల అధ్యక్షులు అన్నవరం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ గిరిజనులకు విద్యనుఅందించడంలో ముందు ఉండాలని, గిరిజన విద్యార్థుల వికాసానికి తోడ్పాటు అందించాలని సూచించారు .



## మహాదేవ్పూర్లో గుడుంబా పట్టివేత...

**- ఒకరిపై కేసు నమోదు..**

**మహాదేవ్పూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మహాదేవ్పూర్ మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ ఉంచిన నాటు సారా (గుడుంబా)ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కవ్వాలా వెంకన్న అనే వ్యక్తి వద్ద అక్రమంగా గుడుంబా ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో అతని వద్ద నుండి 10 లీటర్ల గుడుంబాను గుర్తించి స్వాధీనపరచుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కే. పవన్ కుమార్ తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## పెళ్లి పోచమ్మ ఆలయ నిర్మాణానికి వైభవంగా భూమి పూజ...

**- దాతల సహకారంతో ఆలయ పునర్నిర్మాణం..**

**- పాల్గొన్న సర్పంచ్ మోహన్ రెడ్డి , ఉప సర్పంచ్ సుధీర్ కుమార్**

**మహాదేవపూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న ఆచారాలకు నిలయమైన పెళ్లి పోచమ్మ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ ఆలయ నిర్మాణానికి దాతలు గంధసిరి వరలక్ష్మి ్మ రామన్న దంపతులు ముందుకు వచ్చి, శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.కాళేశ్వర గ్రామస్తుల ఆచారం ప్రకారం..గ్రామంలో ఎలాంటి వివాహ కార్యక్రమాలు జరిగినా, శుభకార్యానికి ముందుగా పెళ్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఇక్కడి సంప్రదాయమని తెలిపారు. నూతన వధూవరులు అమ్మవారి ఆశీస్సులు పొందిన తర్వాతే వివాహ క్రతువులను ప్రారంభించడం అనవాయితీగా వస్తోందని తెలిపారు. కాగా గత కొంతకాలంగా అమ్మవారి విగ్రహాలకు సరైన ఆలయ నిర్మాణం లేక, భక్తులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. భక్తుల ఇబ్బందులను గమనించిన గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తన సొంత చొరవతో, దాతల సహకారాన్ని కూడగట్టి ఈ ఆలయ నిర్మాణ బాధ్యతను చేపట్టారు. సరైన వసతులు లేని చోట ఇప్పుడు ఒక సుందరమైన ఆలయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి , ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ దేవత ఆలయాన్ని పునర్నిర్మించడం సంతోషదాయకమని, దీనివల్ల భక్తులకు మెరుగైన వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు..

**కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

ధర్మ రక్షణకు, భారతీయ స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన అజేయ వీరుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి మహోత్సవాలు నేడు గారెపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. దేశభక్తిని, వీరత్వాన్ని చాటిచెప్పేలా నిర్వహించే ఈ వేడుకలకు మండల ప్రజలు సిద్ధమవుతున్నారు. శివాజీ మహారాజ్ ప్రదర్శించిన ధైర్య సాహసాలను స్మరించుకుంటూ, నేటి యువతలో స్వదేశీ ప్రేమను మరియు సామాజిక బాధ్యతను పెంపొందించడమే ఈ ఉత్సవాల ప్రధాన లక్ష ్యం అని అన్నారు . స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవాలకు మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, యువత మరియు శివాజీ అభిమానులు అధిక సంఖ్యలో విచ్చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహక కమిటీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. శివాజీ మహారాజ్ ఆశయాలను గౌరవిస్తూ, ఆయన స్ఫూర్తిని చాటిచెప్పేలా ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతున్నట్లు ప్రకటించారు.

## ఉత్సాహంగా ఫిజికల్ సైన్స్ ఫోరమ్ టాలెంట్ టెస్ట్..

**- ప్రతిభ చాటిన విద్యార్థులు...**

**కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** కాటారం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరమ్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల మేధస్సుకు పరీక్షగా నిలిచింది. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో విద్యార్థులు కనబరిచిన ప్రతిభ ఆధారంగా విజేతలను ప్రకటించారు.ప్రథమ బహుమతి: ఎ. హర్షిత (కాటారం గురుకుల బాలికల కళాశాల, కాటారం),ద్వితీయ బహుమతి: ఎస్. సందీప్ (గురుకుల బాలుర కళాశాల, కాటారం)తృతీయ బహుమతి వి. తేజస్విని (జెడ్పి హెచ్ ఎస్ చింతకాని), ఎన్. శిరీష (గురుకుల బాలికల పాఠశాల, దామెరకుంట), జి. జగన్ (గురుకుల బాలుర కళాశాల, కాటారం) సంయుక్తంగా గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారిణి శ్రీదేవి విజేతలకు మెమంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడతాయని, విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు.

# స్టార్ చిల్డ్రన్ స్కూల్లో అంతర్గత మార్కుల పరిశీలన

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:** జిల్లా విద్యాశాఖ నియమించిన పదవ తరగతి అంతర్గత మార్కుల పరిశీలనా బృందం స్థానిక మార్కెట్ ఏరియాలోని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్‌ను బుధవారం సందర్శించి విద్యార్థుల రికార్డులను పరిశీలించింది.పాల్వంచ జడ్పీ హైస్కూల్‌కు చెందిన కె.మంగమ్మ నేతృత్వంలోని ఈ బృందం పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల ఫార్మేటివ్ అసెస్మెంట్ (ఫ్ ఏ) ప్రాజెక్ట్ వర్క్‌ల నాణ్యత,క్లాస్ వర్క్‌లు,స్లిప్ టెస్ట్‌ల నిర్వహణ, మార్కుల నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా బృంద నాయకురాలు కె.మంగమ్మ మాట్లాడుతూ, పాఠశాలలో అంతర్గత మార్కుల రికార్డుల నిర్వహణ, మార్కుల కేటాయింపు విధానం





విద్యాశాఖ సూచనల మేరకు అత్యంత స్పష్టంగా, పారదర్శకంగా ఉన్నాయని అధ్యాపకులను అభినందించారు. అనంతరం మార్చి 14 నుండి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షలకు సంబంధించి పరిశీలనా బృందంలోని సభ్యులు వై.సంగమేశ్వర రావు, బి.ప్రభాకర్, పి.పుల్లారావు, వి.మల్లీశ్వరి విద్యార్థులకు పలు సూచనలు,సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న పదవీ విరమణ చేయనున్న ఉపాధ్యాయుడు బి. ప్రభాకర్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. పాఠశాల కరస్పాండెంట్ జి.భాస్కర్ రావు, ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్ రెడ్డి,పదవ తరగతి బోధనా సిబ్బంది, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మేయర్ గణేష్‌ను సన్మానించిన నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ ను రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ నయీమ్ ఖురేషి బుధవారం ఓల్డ్ డిపో లో ఉన్న ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మేయర్ అనంతరం నయీమ్ ఖురేషి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ప్రముఖ వ్యాపారులు జాఫర్ ఖురేషి ,ఆబిద్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికే కట్టుబడి వున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 46 డివిజన్ పాత పాల్వంచ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించిన కొత్వాల విమలాదేవి ని, ఆమె భర్త కొత్వాల శ్రీనివాసరావు ను ముస్లిం మైనార్టీ సోదరులు ఘనంగా సన్మానించారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో బుధవారం



ముస్లిం మైనార్టీ సోదరులు వారిని శాలువా, బొకేలతో సత్కరించారు. స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... కార్పొరేషన్ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీ సోదరులు కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేశారనీ, వారందరికీ కాంగ్రెస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి వైద్యానికి ఆర్థిక సాయం...

**- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పాత పాల్వంచకు చెందిన బాలుడు బద్రిని మానవత్వంతో ఆదుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 46వ డివిజన్ పాత పాల్వంచకు చెందిన సీతారామరాజు, ప్రమీల దంపతుల కుమారుడు బద్రి ఇటీవల అనారోగ్యంతో పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి వైద్య చికిత్స నిమిత్తం వెళ్ళగా ఇంజక్షన్ వికటించి తీవ్ర అనారోగ్యం పాలవగా, విజయవాడలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యానికి లక్షలాది రూపాయలు అవసరమవుతుండగా పాత పాల్వంచలోని కొంత మంది దాతలు మానవత్వంతో 1 లక్షా 53 వేల రూపాయలు సేకరించారు. పాత



పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో బుధవారం ఈ పైకాన్ని కొత్వాల తోపాటు 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవిలు బాలుడి తండ్రి సీతారామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బాలుడి చికిత్సకు లక్షల రూపాయలు అవసరం వుందని, దాతలు విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శిరీష, గౌరీ, నాగమణి, ఆదిలక్షి ్మ, వినయ్, వసుమల్ల తదితరులు పాల్గొన్నారు.

## అన్వర్‌ని పరామర్శించిన టివిఎస్ఎస్ నాయకులు...

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటున్నా బీఆర్ఎస్ నాయకులు హుస్సేన్ తమ్ముడు అన్వర్ ని తెలంగాణ వికలాంగుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ పరామర్శించారు. బుధవారం కొత్తగూడెం బీఆర్ఎస్ సినియర్ నాయకులు మజీ మండల అధ్యక్షులు హుస్సేన్ వాళ్ళ తమ్ముడు అన్వార్ పాషా కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగాలేక పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ అడ్మిట్ కావడం జరిగింది. హాస్పిటల్



కి వెళ్లి కలిసి మనోధైర్యం చెప్పి పరామర్శించారు. తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్ కుమార్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ ఉన్నారు.




## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

**- డిఎంహెచ్ఓ తుకారాం రాథోడ్**

**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష ్యంతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ పిహెచ్ఓ రేగళ్ల పరిధిలోని లక్షీ ్మదేవిపల్లి మండలంలోని ఏఏఎం సెంటర్ చాతకొండ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ అండ్ వెల్‌నెస్ కార్యకలాపాలు, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. సిబ్బందికి ఎన్సీడి స్క్రీనింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, గర్భిణీల ఏఎన్సీ నమోదు శాతం పెంచాలని, పాఠశాలలలో ఆరోగ్య విద్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, అలాగే పోషకాహార లోపంతో బాధపడుతున్న సామ్, మామ్ పిల్లల గుర్తింపు, స్క్రీనింగ్‌ను క్రమం తప్పకుండా చేపట్టాలని సూచించారు. అనంతరం డీఎం హెచ్ఓ సిద్ధార్థ నర్సింగ్ కాలేజీ ను, కొత్తగూడెంలో సందర్శించి నర్సింగ్ విద్యార్థుల కాపింగ్, లైటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థులు సేవాభావంతో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు.





## పాతర్లగడ్డ క్రికెట్ టోర్నమెంట్ విజేత కోటన్న నగర్

**టేకులపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మండలంలోని పాతర్లగడ్డ రైసింగ్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా కోటన్న నగర్ వర్సెస్ మొక్కంపాడు టీం లు ఫైనల్ లో తలపడగ... కోటన్న నగర్ టీం విజయం సాధించింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు . ప్రధమ, ద్వితియ, తృతీయ.... బహు మతులు... ఇవ్వడం జరిగింది... ప్రధమ బహుమతి 20000 కోటన్న నగర్ ,ద్వితీయ బహుమతి 10000/ మొక్కంపాడు తృతీయ బహుమతి 5000 కొప్పురాయి గెలుపుపొందిన టీమ్స్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు. మొదటి బహుమతి ప్రదాత పాతర్లగడ్డ రైసింగ్ స్టార్స్ యూత్, రెండవ బహుమతి ప్రదాత బాన్వి ప్రహర్ష ఫౌండేషన్ ఫౌండర్ రేష్మ, మూడవ బహుమతి ప్రదాత భూక్యా సైదులు నాయక్ రాధ ఎక్స్ ఎంపీపీ. ఈ కార్యక్రమంలో పాతర్లగడ్డ రైసింగ్ స్టార్స్ యూత్, గ్రామ పెద్దలు,తదితరులుపాల్గొన్నారు.



# జాతీయ సేవా పథకం యువజన ఉత్సవాలలో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల

## - ప్రతిభ చాటిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**బోనకల్, ప్రభాతవార్త:** కాకతీయ విశ్వవిద్యాలయం కో ఆర్డినేటర్ ఈసం నారాయణ రావు పర్యవేక్షణలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి జాతీయ సేవా పథకం యువజన ఉత్సవాలు నిన్న ఖమ్మంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు పాల్గొని వ్యాసరచన పోటిలో జిల్లా స్థాయి లో జి. దేవి ద్వితీయ బహుమతిని సాధించింది. క్విజ్ పోటీలో సిహెచ్. సాయికుమార్, బి. హేమంత్ కుమార్, ఎన్. వీణ ద్వితీయ బహుమతిని సాధించారు. ఇటీవల జేఈఈ మెయిన్స్ రిజల్ట్స్ లో కళాశాల విద్యార్థి వేమా. అరవింద్ కుమార్ 69.24 పర్సంటేజ్ సాధించాడు .ఈ విద్యార్థి ని మెమొంటో తో సత్కరించడం జరిగింది. అరవింద్ మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఈ పర్సంటేజ్ సాధించాను అని సమయాన్ని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవడం ద్వారా ఈ మార్కులు సాధించాను అని తెలియజేశాడు, రెండవ సెషన్ కూడా హాజరవుతానని మంచి పర్సంటేజ్ ను పెంచుకొని ఐ ఐ టి సీటు సాధిస్తానని ప్రిన్సిపాల్ కి ప్రామిస్ చేశాడు. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి లింగమనేని. నళిని శ్రీ మాట్లాడుతూ మన కళాశాలలో చదువుతోపాటు విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ గా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ,్మ వ్యక్తిత్వ వికాసాన్ని, నాయకత్వ లక్షణాలను అవలంబించుకుంటూ, క్రమశిక్షణతో చక్కని విద్యార్థులుగా తీర్చిదిద్దటం



జాతీయ సేవా పథకం ద్వారానే సాధ్యమవుతుందని తెలియజేశారు . పోటీలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు, జిడ్డు. జోనాథన్ బాబు, అలానే. రాజేంద్ర కుమార్, పంబి. లక్ష్మీకాంతం, దొడ్డ. పద్మావతి ఉన్నం. రామకృష్ణ మొగిలి. రమేష్ సారా. రాజేంద్ర. గుండా. ప్రియ కుమార్ రెడ్డి, తగరం. యశోద, గ్రంథ పాలకులు అనుముల. మోహన్ యు డి సి మదర్ సాహెబ్, ఎల్ డి సి జశ్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, అరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్వరానికి అంతర్జాతీయ గుర్తింపు...

## - చెన్నై వేదికగా డా పత్తిపాటి ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు

## - పలువురు అభినందనలు...

**చింతకాని ప్రభాతవార్త ఫిబ్రవరి 18:**

మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకురాలు, జానపద కళాకారిణి, బుర్రకథ గాయనీ డాక్టర్ పత్తిపాటి లక్షీ ్మకాంతమ్మ కు అంతర్జాతీయ వేదిక గా అరుదైన గౌరవాన్ని అందుకున్నారు... సమాజంలో నెలకొన్న పలు సమస్యలపై తన పాట, మాటల ద్వారా చైతన్యం నింపుతున్న ఆమెకు ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డు ప్రదానం చేయడం జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచింది...అమెరికన్ యూనివర్సిటీ ప్రెస్ ,వరల్డ్ పీస్ ఎన్ వై ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17, 2026న టీ నగర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమెకు ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందజేశారు...జానపద కళారూపమైన బుర్రకథను సాధనగా చేసుకుని బాల్యవివాహాలు, మద్యపానం నియంత్రణ, మహిళా సాధికారత, కుటుంబ సంక్షేమం వంటి అంశాలపై లక్షీ ్మకాంతమ్మ విస్తృత ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి, స్వయం ఉపాధి మార్గాలు చూపుతూ కుటుంబాల్లో ఆర్థిక స్థిరత్వం తీసుకువచ్చే కృషి చేస్తున్నారు.ఇప్పటికే పలు సంస్థల నుంచి దాదాపు 30కు పైగా అవార్డులు అందుకున్న ఆమెకు తాజాగా లభించిన ఈ అంతర్జాతీయ పురస్కారం సేవా ప్రయాణానికి మరింత ప్రతిష్టను తీసుకొచ్చింది..ఈ సందర్భంగా లక్షీ ్మకాంతమ్మ మాట్లాడుతూ,“ప్రతి అవార్డు నాకు మరింత బాధ్యతను




గుర్తుచేస్తుందనీ సమాజంలో మార్పు కోసం ఇంకా కృషి చేస్తూ ప్రజాసేవలో ముందుండేందుకు కట్టుబడి ఉన్నాను” అని తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ మధుకిషన్ హాజరై అభినందనలు తెలిపారు. ప్రత్యేక అతిథిగా డాక్టర్ చి. ఉషా కిరణ్ రాయ్ పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా కొండూరు హరినారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్కు చెందిన కె. హరినారాయణ రెడ్డి, తమిళనాడు ఆర్మరీ, చెన్నైకు చెందిన ఎల్.ఎన్. పి.కె. సత్యనారాయణ, ఏయూజీపీ కర్ణాటక చాప్టర్ పీస్ అంబాసడర్ బిషప్ సత్యమూర్తి, ఏపీ జనపద సంక్షేమ సంఘం చైర్మన్ డాక్టర్ మిరియాల వెంకట రమణయ్య హాజరయ్యారు. కార్యక్రమ నిర్వహణను చెన్నై చాప్టర్ పీస్ అంబాసడర్ స్టెల్లా నిర్వహించారు.వివిధ రాష్ట్రాల నుంచి సామాజిక సేవకులు, కళాకారులు, కవులు హాజరై లక్షీ ్మకాంతమ్మను ఘనంగా సత్కరించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన మహిళ అంతర్జాతీయ వేదికపై సత్కారం పొందడం ఖమ్మం జిల్లావాసుల్లో ఆనందం, గర్వం నింపింది.

# జేఈఈ మెయిన్స్‌లో భరత్ విద్యార్థుల ప్రతిభ

**మధిర ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** మంగళవారంవిడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో పట్టణానికి చెందిన భరత్ స్కూల్ పూర్వ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనపరిచారు. బొగ్గుల అనిల్ కుమార్ రెడ్డి 98.27 తో ఎం శ్రీ ఉజ్వల్ 90.07 పర్సంటేల్ సాధించారు. మధిర ఏరియాలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన వీరిరువురుని పాఠశాల కరస్పాండెంట్ విద్యాలత వెంకటరెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు డీన్ కడికల రవీంద్రారెడ్డి ప్రైమరీ ప్రిన్సిపల్ టి ఉమా ఇన్చార్జి బి స్రవంతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.






# ఎంపీ రేణుక చౌదరి ఎంపీ లాండ్స్ నిధులు 40 లక్షలు మంజూరు

**మధిర ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**



మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ఎంపీ లాడ్స్ నిధుల నుండి 40 లక్షలు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ జిల్లా నాయకులు జవ్వాజి ఆనందరావు తెలిపారు. మధిర ఎర్రుపాలెం మండలాలకు 40 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు చేసినట్లు తెలిపారు. మీనవోలు, రేమిడిచర్ల ఎనగాలి గ్రామాలలో సిసి రోడ్లకు 15 లక్షలు , దెందుకూరు నిదానపురం రొంపిమల్ల గ్రామాల్లో సిసి రోడ్లకి సైడ్ డ్రైన్లకు రూ. 12 లక్షలు, దేశినేనిపాలెంలో గ్రావెల్ రోడ్డుకు నాలుగు లక్షలు, జీలుగుమాడు గ్రామంలో సిసి రోడ్డుకు నాలుగు లక్షలు ఇల్లూరు గ్రామంలో ఎల్ఈడి బల్బుల ఏర్పాటుకు 4 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేశారని ప్రస్తుతం అభివృద్ధి పనుల కోసం 40 లక్షలు మంజూరు చేయడం పట్ల ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.




# బోనకల్ కేజీబీవీ విద్యార్థినులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

## - దాత నోడల్ ఆఫీసర్ విజయభాస్కర్ రెడ్డి

**బోనకల్, ప్రభాతవార్త :** మండలం కేంద్రంలో గల కేజీబీవీ ని గత నెల




28వ తేదీన పాఠశాలను సందర్శించిన సందర్భంగా అక్కడ చదువుకుంటున్న విద్యార్థినులు సమస్యలను తెలియజేశారు. ముఖ్యంగా భోజనానికి ప్లేట్లు, తాగునీటి కోసం గ్లాసులు లేవని వారు వినతి పత్రాన్ని స్పెషల్ ఆఫీసర్ కి అందించారు. ఆ సందర్భంగా వీలైనంత మేరకు సహాయం అందిస్తానని స్పెషల్ ఆఫీసర్ హామీ ఇవ్వడం జరిగింది.ఆ హామీ మేరకు బుధవారం పాఠశాలలో చదువుకుంటున్న 40 మంది విద్యార్థినులకు ప్లేట్లు. గ్లాసులు పంపిణీ చేయడం చేశారు. అందులో ముగ్గురు విద్యార్థినులు అనాథలు కాగా, మిగతా 37 మంది విద్యార్థినులు సింగిల్ పేరెంట్ కుటుంబాలకు చెందినవారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య. పాఠశాల ఉపాధ్యాయుల. సమీపంలోని అనాథ శరణాలయంలో నివసిస్తున్న మరో 10 మంది దివ్యాంగులకు కూడా స్టీల్ ప్లేట్లు మరియు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవసరమైన మోలిక సదుపాయాలు అందించాలనే సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన కల్లూరు తొలి మున్సిపల్ చైర్మన్

## - పిల్లలతో కలిసి భోజనం చేసిన మున్సిపల్ చైర్మన్

**కల్లూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

కల్లూరు తొలి మున్సిపల్ చైర్మన్ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి,. పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ మాట్లాడుతూ కలెక్టర్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం కావడంతో గిరిజన బిడ్డనైన నేను మున్సిపాలిటీ చైర్మన్ గా ఎన్నిక కావడంతో తొలి పర్యటనగా గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించి, వారితో కలిసి భుజించటం చాలా ఆనందదాయకంగా ఉందని.. ఏమైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరి చేయడానికి ప్రయత్నిస్తానని, ఈ గిరిజన హాస్టల్ అభివృద్ధి కోసం పాటుపడతానని.. మీకు ఏ ప్రాబ్లం వచ్చినా నన్ను సంప్రదించవచ్చని పేర్కొంటూ తన విజయాన్ని పురస్కరించుకొని పిల్లలకు బిస్కెట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరావు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, 3వార్డ్ కౌన్సిలర్ సుధారాణి, వివిధ కౌన్సిలర్ లు, కాంగ్రెస్ నాయకులు చంద్రావు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం కార్పొరేషన్ విజయంతో సిపిఐ చారిత్రాత్మక ఘనత

**- జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్‌కు ఘన సన్మానం**

**- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అభినందన సభ...**




**కొత్తగూడెం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**
కొత్తగూడెం కార్పొరేషన్‌కు తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో సిపిఐ 23 డివిజన్లతో పాటు మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడం పట్ల ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మేయర్‌గా ఎన్నికైన మూడ్ గణేష్‌ను, కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పర్యవేక్షణ, సూచనలతో పార్టీ అభ్యర్థుల గెలుపుకు నిరంతర కృషి చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషాను ఘనంగా సన్మానించారు. సిపిఐ, ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఇద్దరికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ... కార్మిక, ప్రజా వర్గాల విశ్వాసానికి ఇది నిదర్శనమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కొత్తగూడెం అభివృద్ధికి మేయర్, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ విజయం ప్రజా పోరాటాలకు లభించిన గౌరవమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ వి రమణ మూర్తి, బాజీ సైదా తదితరులు పాల్గొన్నారు.


# కార్మిక సమస్యలు సత్వరమే పరిష్కరించాలి...

**- జిఎంతో చర్చించిన ఏఐటీయూసీ నాయకులు**



**రుద్రంపూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలో కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ను ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ కలిసి చర్చించారు. వీ కే ఓ సీ ఉపరితల గని లో ఉత్పత్తి ప్రారంభించి స్థానిక కార్మికుల తో ఖాళీలను సర్దుబాటు చేయాలని, ఏరియా వర్క్ షాప్ లో క్లర్క్ ల కొరత ఉన్నందున కార్మికులకు రావలసిన ఇంక్రిమెంట్ లు , ప్రమోషన్ లు , పరిపాలన సంబంధిత పనులలో జాప్యం జరుగుతున్నదని కావున వెంటనే వర్క్ షాప్ లో క్లర్క్ ల ఖాళీలను నియమించాలని తెలిపారు.అదేవిధంగా కార్మికవాడ గౌతంపూర్ లోని స్విమ్మింగ్ పూల్ మెయింటెనెన్స్ మరియు స్విమ్మింగ్ కోచ్ కొరకు సిబ్బంది నీ కేటాయించాలని కోరారు,సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిఎం త్వరితగతన సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం సీపీఐ పార్టీ నూతనంగా ఎన్నికైన 18వ డివిజన్ కార్పొరేటర్ కంచర్ల హిమశ్రీని జిఎం షాలెం రాజుకు పరిచయం చేసారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణ మూర్తి, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, బ్రాంచ్ ఆఫీస్ బేరర్ సందేబోయిన శ్రీనివాస్, పిట్ కార్యదర్శులు మధు కృష్ణ, సౌజన్య, సిపిఐ పార్టీ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జేములయ్య, సిపిఐ నాయకులు పాటి మోహన్,మండల రాజు,కోటి,శివ సుదర్శన్,మన్నెంపల్లి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన సీపీఓ



**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వివిధ కార్యాలయంలో తెలంగాణ ఔట్సోర్సింగ్ జేఏసీ క్యాలెండర్ ఆవిష్కరణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి కె. సంజీవరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడల అధికారి ఎం. పరందామా రెడ్డి చేతుల మీదుగా జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. క్యాలెండర్ ఆవిష్కరణలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దిలీప్, జిల్లా సెక్రెటరీ అన్వేష్, జిల్లా సభ్యులు నిర్మల్, అన్వర్. శేషయ్య. రషీద్. శ్రీనివాస్. ప్రసన్న.మునిష్. మాన్సింగ్. నాగరాజు. సాయి ప్రదీప్,రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటరేటర్లను సన్మానించిన ఏ.యస్.జే...





**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**
ఇటివలే జరిగిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించి కార్పొరేటరేటర్లు గా ప్రమాణ స్వీకారం చేసిన జయంతి మసుద్ (54 వ డివిజన్), మహమ్మద్ షాహిర (57 వ డివిజన్), మహమ్మద్ దావూద్ (58వ డివిజన్), లను అహలే సున్నత్వల్ జామాత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ కరీం ఖాద్రీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రజల ఆకాంక్షల మేరకు గెలుపొందిన కార్పోరేటర్లు పని చేయలని కమిటీ సభ్యులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ కరీం ఖాద్రీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, షేక్ యఖుబ్ ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సైన్ ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ షమీ, షఫీ, మహబూబ్ ఖాద్రీ, సయ్యద్ అన్వార్, పట్టణ ఉపాధ్యక్షుడు ఈషా తదితరులు పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతన పుస్తకాల పంపిణీ సభ

**- గ్రామాభివృద్ధికి విద్యా, వైద్య సౌకర్యాలు బాగుండాలి**

**- సర్పంచ్ కొండ్రు ప్రసాద్**

**పాల్వంచ,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**



మండలంలోని దంతెలబోర ప్రాథమికోన్నత పాఠశాలలో ఎర్రబోరు, సీతారాంపురం గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కొండ్రు ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగు,ఇంగ్లీష్ కాపీ రైటింగ్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆడియో సిస్టంను కూడా ఆయన ప్రారంభించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెంపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థులకు సర్పంచ్ కొండ్రు ప్రసాద్ చేతుల మీదుగా పుస్తకాలు,పెన్సిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి విద్య, వైద్య రంగాలు బలోపేతం కావాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.కాపీ రైటింగ్ పుస్తకాల కోసం ఉపాధ్యాయులు తమను కోరడంతో తన వంతు సహాయంగా వెంటనే వాటిని అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి,రామేశ్వరి,ఈరు,భీము,మంగీలాల్, గ్రామస్తులు నాగిరెడ్డి,సత్యనారాయణ,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ 21వ త్రైవార్షిక ప్రతినిధుల మహాస రాష్ట్ర కార్యవర్గ కమిటీలో రజాక్‌కు స్థానం

**రుద్రంపూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**



హైదరాబాద్ లోని ఐఎన్టియుసి యూనియన్ ద్వారా ఆర్టీసీ భవన్ లో నిర్వహించిన ఏపీ టీజీ స్టేట్ బ్రాంచ్ ఐఎన్టీయూసీ 21వ త్రైవార్షిక ప్రతినిధుల మహాసభలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొని రాజకీయ తీర్మానంను ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రకార్యవర్గ కమిటీ లో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కు స్థానం కల్పించిన సందర్భంగా డాక్టర్ జి. సంజీవరెడ్డి, అలాగే సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జాతీయ నాయకులు, త్యాగరాజన్, నర్సింహారెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, ఆల్బర్ట్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రాజేశ్వరరావు, సెంట్రల్ కమిటీ మెంబర్స్ సకినాలు సమ్మయ్య, పోచం శ్రీనివాస్, రాజేశ్వరరావు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలు రంగాల కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాలలో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ఉపాధి హామీ పనులు సకాలంలో పూర్తి చేయాలి
- రుణాల రికవరీపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- ఈజిఎస్, సెర్ప్, గ్రామ పంచాయతీ కార్యకలాపాలపై

సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఈజిఎస్, సెర్ప్, గ్రామ పంచాయతీ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..ప్రతి నెల గ్రామంలో పారిశుద్ధం , త్రాగునీటి సరఫరా అనుసరిస్తున్న విధానాలపై సమావేశాలు నిర్వహిస్తూ మినెట్స్ కాపీ లను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 20 వరకు గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాపై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో గుర్తించిన అంశాలను 4 వారాలలో పరిష్కరించి వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలంలో తక్కువగా ఉపాధి హామీ పనులు జరిగాయని, మండలాల్లో ఉపాధి హామీ పనుల క్రింద మంజూరు చేసిన అభివృద్ధి పనులు క్షేత్ర స్థాయిలో పూర్తి చేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, చేసిన పనుల వివరాలను రికార్డులలో నమోదు చేసి సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎంపిడిఓ, ఎంపిఓ, ఏఈ పిఆర్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి మండలంలో ఉపాధి హామీ క్రింద క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కాని పనులు క్లోజ్ చేయాలని, పురోగతిలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సోషల్ ఆడిట్ కు సమాంతరంగా ఉపాధి హామీ పనులు కూడా జరిగేలా చూడాలని, ఆడిట్ పేరుతో పనుల్లో వేగం తగ్గవద్దని అన్నారు.మహిళలను స్వశక్తి మహిళా సంఘాలలో భాగస్వామ్యం చేసేందుకు నూతన ఎస్.హెచ్.జి. లను ఏర్పాటు చేయాలని, కొత్త ఎస్.హెచ్.జి. లకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని అన్నారు. గ్రామ సమాఖ్య, మండల సమాఖ్యలకు సొంత భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామ సమాఖ్య, మండల సమాఖ్య భవనాల నిర్మాణం కోసం కేటాయించే స్థలాలు వివాద రహితంగా ఉండాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష ్యం మేరకు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఎన్.పి.ఏ గ్రూప్ నుంచి డబ్బు రికవరిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. రుణాల రికవరి సీరియస్ గా పరిగణించాలని, మహిళా సంఘాలను రెగ్యులర్ ఫాలో అప్ చేస్తూ తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ రుణాలు చెల్లింపు చేసేలా చూడాలని అన్నారు. గ్రామాలలో పన్నులు వసూళ్ల పై దృష్టి సారించి ప్రతి గ్రామంలో నిర్దేశిత లక్ష ్యం ప్రకారం వంద శాతం పన్ను వసూలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పంచాయతీలకు వచ్చే గ్రాంట్ నిధులను పకడ్బందీగా ఖర్చు చేయాలని, ఎక్కడ కూడా ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్డిఓ కె. శ్రీరామ్, డిపిఓ రాంబాబు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, డివిజనల్ పంచాయతీ అధికారిణి విజయలక్ష్మి ్మ, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# పరిధియ ధమని వ్యాధి సమస్యకు ఎండోవ్యాస్కర్ టెక్నిక్‌తో వైద్యం

**ఖమ్మం వైద్య విభాగం,ఫిబ్రవరి 18(ప్రభాతవార్త):**




హైదరాబాద్ హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ లో పరిధియ ధమని వ్యాధి సమస్యకు అతి తక్కువ ఖర్చుతో ఎండోవ్యాస్కర్ టెక్నిక్ తో వైద్యం నిర్వహించామని యశోద హాస్పిటల్ కన్సల్టెంట్ వసక్యూలర్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీ కాంత్ రాజు తెలిపారు. బుధవారం ఖమ్మం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పడిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ నందు పిఏడి సమస్య వచ్చిన వారికి అడ్వాన్స్ టెక్నాలజీ ప్రొసీజర్ తో అత్యాధునిక సదుపాయాలతో అతి తక్కువ ఖర్చుతో ఓల్డ్ క్లాస్ స్థాయిలో ఎండోవ్యాస్కర్ టెక్నిక్ ద్వారా వైద్యం అందిస్తున్నాం అన్నారు . ఈ ప్రొసీజర్ ను నిడిల్ పంచర్ ద్వారా జస్ట్ వైర్లు పాస్ చేస్తారు ఎక్కడ కూడా ఒక్క కోత కూడా కనబడదు ఎటువంటి మత్తుమందు ఇవ్వకుండా పేషంట్ స్పృహలో ఉన్నప్పుడే చేస్తారన్నారు . ఆ తర్వాతకి యధా విధంగా అన్ని పనులు చేసుకోవచ్చు అని తెలిపారు . కాళ్లకు సంబంధించిన ఫిజికల్ యాక్టివిటీ వ్యాయామం చేయడం , దుమ్మపానం , మద్యపానాలకు దూరంగా ఉండటం వల్ల ఆపరేషన్ ద్వారా వచ్చే ఫలితాన్ని ఎక్కువకాలం అనుభవించగలరని పేర్కొన్నారు . యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఉండటం వల్ల ఇప్పటివరకు ప్రతి నెల సుమారు 100 నుంచి 150 మంది పేషెంట్లను రికవరీ చేసి పంపిస్తున్నామన్నారు . ప్రతి ముగ్గురిలో ఒకరికి షుగరు కంపల్సరిగా ఉంటుందని షుగర్ ఉండే వంద మందిలో 30 మందికి పెరిఫెరల్ అరటీరియల్ డిసైజ్ (పిఏడి) సమస్య ఉంటుందన్నారు . ఈ సమస్య వచ్చిన వారిలో మూడు రకాల సింటమ్స్ చూపిస్తుంది . ఫస్ట్ ది నడిచేటప్పుడు పిక్కలు బాగా పట్టుకుని భరించరని నొప్పితో ఏటువంటి పని చేసుకోలేరు , రెండవది పాదాలలో భరించరాన్ని నొప్పుతో నిద్ర పట్టక మనిషి ఆత్మహత్య చేసుకోవాలనే స్థితిలో ఉంటాడు , మూడవది మానని గాయాలు కాళ్లలో అవడం , కాళ్లలో ఒక భాగం నల్లగా మారడం , కుళ్ళిపోవడం , దుర్వాసన రావడం వంటి లక్షణాలు ఉంటాయి . అలా ఉన్నప్పుడు వెంటనే వాస్కులర్ సర్జన్ డాక్టర్ ను కలిసి సలహా సూచనలు తీసుకోవాలన్నారు . వ్యాధి లక్షణాలను పరిగణనలోకి తీసుకుని అవసరాన్ని బట్టి డాప్లర్ టెస్ట్ , సిటీ యాంజియోగ్రామ్ టెస్టు లు చేపించుకోవడం ద్వారా వ్యాధి తీవ్రత బయటపడుతుందన్నారు . ఈ వ్యాధిని సీరియస్గా తీసుకుని వీళ్ళైంతవరకు చికిత్స చేయించుకోవాలని సూచించారు . ఒకేసారి రెండు కాళ్ళకు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు . ఇది ఎక్కువగా తంబాకు , సిగరెటు , మద్యపానం తీసుకునే వారికి మరియు ఉబకాయం ఉన్న వారికి ఈ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి అన్నారు . ఇది వచ్చినప్పుడు నిరక్ష్యంల్ల చేస్తే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది లేదా కాళ్లు గాని వేలు తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు . దీనిని లెగ్ ఎటాక్ అంటారని పేర్కొన్నారు . హార్ట్ బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ ఎలా వేస్తామో అదేవిధంగా కాళ్లలో బ్లాక్ అయినా రక్తనాళాలకు బైపాస్ సర్జరీ లేదా స్టెంట్ వేస్తారన్నారు . దాన్ని గుర్తించి తగిన వైద్యం అందించి కాళ్లలో తగిన రక్త సరఫరా పెంచడం ద్వారా వారి యొక్క ప్రాణాలు , కాళ్లు , వేళ్ళు కాపాడుకోగలుగుతాం . ఎక్కువ శాతం షుగర్ పేషెంట్ కు కాళ్లకు ఒకచోట పుండు అయి దాన్ని నిరక్ష్యంల్ల చేయడం వల్ల ఈ సమస్యలు ఏర్పడుతుందన్నారు . ఎవరైనా హాట్ కు ఇంపార్టెంట్ ఇస్తారు గానీ కాళ్లకు ఇవ్వలేకపోతున్నారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హై టెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ డి . బాలరాజు , టీం లీడర్ కే . మహేష్ తదితరులు పాల్గొన్నారు .

# అక్రిడేషన్లు పొందడంలో జర్నలిస్టుల ఇబ్బందులను తొలగించండి

- ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టికి డబ్ల్యూజేఐ ప్రతినిధుల వినతి



**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం (ఐ అండ్ పీఆర్) జారీ చేసిన ది తెలంగాణ మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025 లో కొన్ని నిబంధనలు జిల్లాల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డుల్తు పొందడంలో ఇబ్బందిగా మారాయని, వాటికి వెంటనే సవరణలు చేయాలని కోరుతూ వర్కింగ్ జర్నలిస్ట్సు ఆఫ్ ఇండియా (జూరి)ఖమ్మం జిల్లా ప్రతినిధులు కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టికి వినతి పత్రం సమర్పించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో అనుదీప్ దూరిశెట్టిని కలిసిన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. ఎస్ రావు, ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కోకన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జాబిశెట్టి కుటుంబరావు, బొడ్డుపల్లి రవీందర్ అక్రిడేషన్లు పొందడంలో చిన్న పత్రికలు, డెస్క్,ఇండిపెండెంట్, వెబ్ సైట్, కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సారి 2,000 నుండి 15, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు అసలు జిల్లా కేంద్రంలో అక్రిడేషన్ కార్డులే లేవని తెలిపారు. 15,000 నుండి 25, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు ఒక్క జర్నలిస్టుకు మాత్రమే కార్డు(మండలం) ఇస్తున్నారని, ఫోటో గ్రాఫర్ కు కూడా కార్డు లేదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అలాగే, 25,000 నుండి 75, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు సహితం ఒక జర్నలిస్ట్, ఒక ఫోటో గ్రాఫర్ కు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇస్తున్నారని, ఈ మూడు కేటగిరీల్లో డెస్క్ జర్నలిస్టులకు, జిల్లాలో ప్రచురణ కేంద్రం వుంటే ఒక్కొక్క కార్డు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇవి ఆయా పత్రికల్లో పని చేస్తున్న ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు ఏ మాత్రం సరి పోనందున ప్రతి కేటగిరీలో కార్డులు పెంచాలని, జిల్లా కేంద్రాల్లో పని చేసే క్రైమ్, స్పోర్ట్సు, కల్చరల్, ఎడ్యుకేషన్ జర్నలిస్టులకు కూడా రాష్ట్ర స్థాయిలో ఇచ్చినట్లు అక్రిడేషన్ కార్డుల్తు ఇవ్వాలని కోరారు. డెస్కులో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, మహిళా జర్నలిస్టులు 33 శాతం లేని చోట ఆ కార్డులను మిగిలిన డెస్క్ జర్నలిస్టులకు ఇవ్వాలని, నిబంధనల్లో మాండేట్రీ అన్న పదాన్ని తొలగించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కార్డులు పొందాలంటే, ఇండిపెండెంట్ (ఫ్రీలాన్సర్) జర్నలిస్టులు 5 పాత కార్డులతో పాటు 6 నెలల్లో ప్రచురితమైన 20 బై లైన్ వార్తా క్లిప్పులు పపెట్టాలని విధించిన నిబంధనను సవరించాలని కోరారు. సీనియర్ జర్నలిస్టులు ఎక్కువగా చిన్న పత్రికలు, డిజిటల్ మీడియాలో వార్తలు రాస్తున్నందున, ఇండిపెండెంట్ జర్నలిస్టులు తమ వార్తలకు ఏ వేదికను ఉపయోగించుకున్నా , వార్త ఎక్కడ ప్రచురితమైనా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని సూచించారు. న్యూస్ వెబ్ సైట్లకు గడిచిన 6 నెలల్లో ... నెలకు 5 లక్షల యూనిక్ విజిటర్స్ వుండాలన్న నిబంధన కూడా సరైంది కాదని పేర్కొన్నారు. డిజిటల్ మీడియాలో ఒక యూనిక్ విజిటర్ ఒక పేపర్ సబ్ స్క్రైబర్ తో సమానమని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 2.5 లక్షల సర్క్యులేషన్ వున్న పత్రికలనే పెద్ద పత్రికలుగా గుర్తించినప్పుడు, ఒక వెబ్ సైట్ కు నెలకు 5 లక్షల యూనిక్ విజిటర్స్ వుండాలని నిబంధన పెట్టడం సమంజసం కాదని ఎర్కొన్నారు. ఇది పెద్ద పత్రికల సర్క్యులేషన్ కన్నా (డబుల్) చాలా ఎక్కువగా వున్నంద ఈ సంఖ్యను బాగా తగ్గించాలని కోరారు. అలాగే కేబుల్ టీవీ జర్నలిస్టులకు ప్రసార కేంద్రంలో (జిల్లాలో) 3 అక్రిడేషన్ కార్డులు మాత్రమే ఇస్తున్నారని, వాటిని గతంలో లాగా 4 కార్డులకు పెంచాలని కోరారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులను అర్థం చేసుకొని తన పరిధిలో వున్న వాటిని పరిష్కరించాలని, లేని వాటిని సంబంధిత శాఖాధికారులకు పంపాలని కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టికి డబ్ల్యూజేఐ ప్రతినిధులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలి

**- ఇళ్ల పనుల్లో ఆలస్యం జరిగితే అధికారులదే బాధ్యత**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**




**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:**



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గృహ నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా అవసరమైన సాంకేతిక సహాయం, నిర్మాణ సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ లో పినపాక నియోజకవర్గం హౌసింగ్ పనుల పురోగతిపై అన్ని మండలాల హౌసింగ్, రెవిన్యూ, ఫారెస్ట్, మండలం ప్రజాపరిషత్, మండలం పంచాయతీ, ఐటీడీఏ అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఆయా మండలాల పరిధిలో హౌసింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అమలు అవుతున్న గృహ నిర్మాణ పనుల పురోగతి, లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణ నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై ఆయా శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ పనుల్లో ఆలస్యం జరిగితే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గృహ నిర్మాణం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, ప్రతి దశలో పర్యవేక్షణ పెంచాలని, అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాల ప్రయోజనాలు సమయానికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అంతేకాకుండా, కాలనీలలో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం వంటి మౌలిక వసతులు సమగ్రంగా కల్పించేందుకు ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అన్నారు. ప్రజలకు ఇళ్లు కేవలం నిర్మించడం మాత్రమే కాకుండా, నివసించడానికి అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్, ఐటీడీఏ ఈఈ మధుకర్, హౌసింగ్ డీ ఈ సవైరాం తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం

**- కొత్త ఇల్లును లబ్ధిదారునితో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:**



మణుగూరు మండలం ఇప్పల సింగారం గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు పాల్గొని కొత్త ఇల్లును లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలు సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు హౌసింగ్ డీఈ సవైరాం గారు, ఏఈ సంతోష్ , ఎంపీఓ వెంకటేశ్వర్లు , విప్పలసింగారం సర్పంచ్ పాల్వంచ రాములు , గోరంట్ల కనకయ్య , కూనవరం సర్పంచ్ ఏనిక శ్వేత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనార్టీ అధ్యక్షులు రహీం పా షా గ, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి , దొబ్బల వెంకటప్పయ్య , పోలమూరి రాజు, లబ్ధిదారులు ఎస్.కె పర్వీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భవిత విద్యార్థుల ప్రతిభ

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:**

ఇటీవల హైదరాబాద్ లోని దోమలగూడ ప్రభుత్వ కళాశాల (ఫిజికల్ ఎడ్యుకేషన్)లో జరిగిన రాష్ట్రస్థాయిలో దివ్యాంగ విద్యార్థులఆటల పోటీల్లో మణుగూరు భవిత స్కూల్ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులను అందుకున్నారు. అందులో భాగంగా భవిత స్కూల్ విద్యార్థులు డి.దుర్గాభవాని,ఎ. అనితలు లెమన్ అండ్ స్పూన్ లో 2,3 స్థానాలు గెలుచుకున్నారు. ఈ విద్యార్థులకు బుధవారం ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



## మునగపంట సాగు ఎంతో మేలు

**- మణుగూరు ఏఈఓ కొమరం లక్ష్మణ్ రావు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:**


మునగ పంట సాగుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మణుగూరు ఏఈఓ కొమరం లక్ష్మణ్ రావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం అన్నారం గ్రామంలో మేడ నరసింహారావు సాగు చేస్తున్న మునగ పంట సాగును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగ కాయలతో పాటు, ఆకులు కూడా ఉపయోగపడతాయని అన్నారు. మునగ గింజల నుంచి వచ్చే నూనె కూడా చాలా విలువ ఉన్నదని తెలిపారు. ఉపాధి హామీ కార్డు వున్న రైతులకు మునగ సాగుకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ రైతులు బత్తుల శ్రీనివాస్, మోరే శ్రీనివాసరావు, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు తన చేతుల మీదుగా 27 మంది లబ్ధిదారులకు రూ.27.03 లక్షల కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అద్దంకి నరేష్, డిటి రామారావు , ఎంపీఓ వెంకటేశ్వర్లు , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి , సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, గాండ్ల సురేష్ , కొలపిన్ని మానస, కృష్ణవేణి ఎస్.కె రహీం, దొబ్బల వెంకటప్పయ్య, రహీం పాషా , దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, పాతూరి వెంకన్న , గణేష్ రెడ్డి, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బాలికల వసతి గృహ లో హెల్త్ క్యాంప్



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:**

మణుగూరు పీ హెచ్ సీ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ సెంటర్ నందు ఎంజేపీటీబీసీ గర్ల్స్ హాస్టల్ లో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. విద్యార్థుల రుగ్మతల సంబంధించి ఎక్కువగా టాన్సిల్, జలుబు, దగ్గు వాటికి సంబంధించిన మందులు అందజేశారు. పిల్లలు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, తడి లో దుస్తుల ధరించరాదని , పరిశుభ్రమైన శానిటరీ నాప్కిన్స్ వాడాలని, నీరు ఎక్కువగా తీసుకోవాలని డాక్టర్ సునీల్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, కృష్ణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలుగా అందని వేతనాలు

**- మణుగూరులో బీటీ పీఎస్ కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:

మణుగూరు లోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నందు పనిచేస్తున్న సుమారు 600 మంది కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఆరు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కాంట్రాక్ట్ కార్మికులు బుధవారం మణుగూరు బి.టి.పి.ఎస్ (బీగిశిళి) చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న కు వినతిపత్రం అందజేశారు. ఇప్పటి వరకు రావాల్సిన జీతాల గురించి కాంట్రాక్టర్లను అడగగా, ప్లాంట్ యాజమాన్యం నుండి బడ్జెట్ విడుదల కాలేదని, బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వారు సమాధానం ఇస్తున్నట్లు కార్మికులు వాపోయారు.గత ఆరు నెలలుగా వేతనాలు లేకపోవడంతో కుటుంబ పోషణ భారమైందని, పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక, అత్యవసర వైద్య ఖర్చులకు కూడా అప్పులు చేయాల్సి వస్తోందని కాంట్రాక్ట్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్లాంట్ ప్రారంభం నుండి కష్టపడి పనిచేస్తున్న తమ పట్ల యాజమాన్యం మానవతా దృక్పథంతో ఆలోచించాలని, వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని వారు కోరారు . మా వేతనాల విషయంలో చీఫ్ ఇంజనీర్ జోక్యం చేసుకుని, కాంట్రాక్టర్లతో మాట్లాడి తమకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో కుటుంబాలతో సహా ఆందోళన బాట పట్టక తప్పదని కాంట్రాక్ట్ కార్మికులు తెలిపారు.



## చిన్న అరుణాచల క్షేత్రంలో హుండీ లెక్కింపు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో ఈ హుండీ లెక్కింపు జరిగింది 2026 సంవత్సరం ఫిబ్రవరి 1 నుండి 17 తేదీ వరకు వచ్చిన హుండీ ఆదాయాన్ని లెక్కించగా 1,12,000 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.

### - అన్నదానానికి నాలుగు క్వింటాళ్ల బియ్యం వితరణ



నరసాపురం లోనున్న చిన్న అరుణాచల క్షేత్రంలో నిత్య అన్నదానానికి లక్ష్మీ నగరం గ్రామానికి చెందిన కోట్ల రమేష్ అనే భక్తుడు బుధవారం నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామికి అందించారు ఈ సందర్భంగా శివ నాగ స్వామి మాట్లాడుతూ ఆలయం వద్ద నిత్య అన్నదాన కార్యక్రమానికి అనేక పర్యాయాలు స్వామి వారి భక్తుడు కోట్ల రమేష్ దేవాలయానికి బియ్యాన్ని అందజేశారని ఆయన సహృదయానికి దేవాలయం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రేగా సైన్యం వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

పినపాక, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:

మండల పరిధిలోని పొట్లపల్లి గ్రామంలో రేగా సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడం ఎంతో అవసరమని, యువత క్రీడలలో పాల్గొని శారీరకంగా బలంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో



మల్లారం సర్పంచ్ ఇర్ప సాంబశివరావు, గడ్డంపల్లి సర్పంచ్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలిశెట్టి సత్తిబాబు, దాట్ల వాసుబాబు, రవి శేఖర్ వర్మ, గుమ్మడి గాంధీ, నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంగళరావు ప్రాజెక్ట్ అలుగు నిర్మాణం నాణ్యతతో నిర్మించాలి

### - వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణ పనులను పరిశీలించిన రైతులు

### - ప్రాజెక్టు అలుగు నాణ్యతలో ప్రమాణాలు పాటించకపోతే కలెక్టర్కు ఫిర్యాదు చేస్తాం: అన్నదాతలు

చంద్రుగొండ, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ



మండలం సీతాయిగూడెం గ్రామంలో గల సాగునీటి ప్రాజెక్ట్ అయిన వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్ అలుగు నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు. బుధవారం ప్రాజెక్ట్ అలుగు నిర్మాణ పనులను, అక్కడ నిర్మాణ పనులకు వాడే ఇసుక, కంకరను



రైతులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రాజెక్ట్ అలుగు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.33 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. పనులను పర్యవేక్షి ంచాల్సిన అధికారులు నిర్మాణం వద్ద లేకపోవడంతో, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రూ కోట్లాది రూపాయలతో పనులు జరుగుతున్న, సంబంధించిన ఇరిగేషన్ శాఖ అధికారులు కనీసం పర్యవేక్షణ చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నదాతలు ఆరోపించారు. చంద్రుగొండ మండలానికి ప్రధాన సాగునీటి ప్రాజెక్ట్ అయిన వెంగళరావు సాగర్ కు అలుగు నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ప్రాజెక్ట్ కింద 3,000 ఎకరాల కు పైగా ఎకరాలు. సాగు అవుతుందన్నారు. కావున పనులను నాణ్యత ప్రమాణాలతో పాటించి ప్రాజెక్టు నిర్మాణం ఉండేలా నిర్మించాలని కోరారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే రైతులందరం కలిసి కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతయ్య గూడెం సర్పంచ్ పిట్టల రామలక్ష్మయ్య, దామరచర్ల ఉపసర్పంచ్ సంగొండి రాఘవులు, సిపిఐ మండల కార్యదర్శి బొర్ర కేశవరావు, రైతులు స్థానిక మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సమాజానికి శుభాకాంక్షలు

### - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర




ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దివ్య ఖురాన్ అవతరించిన ఈ పవిత్ర మాసంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఉపవాస దీక్షలు, ప్రతినిత్యం ఐదారు సార్లు ప్రార్థన, పేదలకు దానధర్మాలు చేస్తూ, ఆధ్యాత్మిక చింతనతో నియమ నిష్ఠలతో ముందుకు సాగుతారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్ని ధర్మాలను సమదృష్టితో చూశారని, ముస్లింల సంక్షేమం, ఉన్నతికి పలు పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుపర్చారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను ఇంగ్లీష్ మీడియంలో ఉచితంగా అందించేందుకు గాను పెద్ద సంఖ్యలో మైనారిటీ గురుకులాలను నెలకొల్పారన్నారు. షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్షా 1,116 రూపాయల చొప్పున ఉచితంగా అందించిన మహనీయులు కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర తెలిపారు. విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించేందుకు ఆసక్తి చూపే యువతకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ పేరిట 20లక్షల చొప్పున విమాన టికెట్ తో పాటు ఉచితంగా అందించారని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఇమామ్, మోజంలకు పారితోషికం ఇచ్చి కేసీఆర్ గౌరవించారని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణలో మత సామరస్యం వర్ధిల్లిందని, మైనారిటీలు శాంతియుతంగా జీవించారని ఎంపీ రవిచంద్ర అన్నారు. రంజాన్ సందర్భంగా పేదలకు నూతన వస్త్రాలను, దుస్తులు బహుకరించడం, ప్రార్థనాస్థలాల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేరడం జరిగిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. అదేవిధంగా కేసీఆర్ అధికారికంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసే వారన్నారు. మహ్మద్ ప్రవక్త బోధించిన ప్రేమ, శాంతి, సత్యం, దయ, కరుణలు నాటికి, నేటికి, ఏనాటికి కూడా మానవాళికి ఆచరణీయం, అనుసరణీయమని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ వాసులు, దేశవిదేశాల్లో నివసిస్తున్న, స్థిరపడిన మన రాష్ట్రానికి చెందిన ముస్లిం సమాజానికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉజ్వల భవిష్యత్తు

### - జూలూరుపాడు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి


జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:




ప్రాథమిక స్థాయి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం వలన ఉజ్వల భవిష్యత్తును విద్యార్థులు సొంతం చేసుకోవచ్చని జూలూరుపాడు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. స్థానిక సాధన కళాశాల ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మండల కేంద్రంలోని యల్లంకి గార్డెన్లో బుధవారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆత్మవిశ్వాసంతో ఇష్టంతో చదివి పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. చదువుల్లో భవిష్యత్తులో రాణించాలంటే సానుకూల దృక్పథం కలిగి ఉండాలన్నారు. కార్పొరేట్ స్థాయి పాఠశాలలు, కళాశాలల్లో చదివితేనే ఉద్యోగాలు సాధించవచ్చనే ఆలోచన పెట్టుకోవద్దని సూచించారు. మారుమూల పల్లెల్లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యను అభ్యసించిన వారు ఎందరో జిల్లా, రాష్ట్రస్థాయి ఉద్యోగాలు పొంది, మంచి పేరు ప్రతిష్టలు సంపాదించిన విషయాన్ని గమనించాలని కోరారు. కష్టపడి చదువుకుంటే విజ్ఞానం పొందవచ్చని, తద్వారా ప్రతి ఒక్కరూ వారు ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానంలో ఉండవచ్చని తెలిపారు. ఉన్నత విద్య ద్వారా ఆశించిన లక్ష్యాన్ని చేరుకుంటే తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన గురువులు, పుట్టిన ఊరికి కూడా మంచి పేరు తీసుకురావచ్చని తెలిపారు. ఇది పరీక్షల సమయం అనే విషయాన్ని గుర్తించుకొని ప్రతి ఒక్క విద్యార్థి ఏకాగ్రతతో చదివి పరీక్షలు రాయడం వలన ప్రతిభను కనబరచవచ్చని తెలిపారు. ముఖ్యంగా అత్యధిక విచ్చేసిన సిఐ శ్రీలక్ష్మికి కళాశాల బృందం ఘన స్వాగతం పలికిన అనంతరం శాలువాతో సత్కరించారు. వీడ్కోలు కార్యక్రమం సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వేపూరి నరసింహారావు, అధ్యాపక బృందం అజయ్, నరసింహారావు, శిరీష, తేజస్విని, పల్లవి, అనిత, సింధు, భావన, సుజాత పాల్గొన్నారు.

## యస్‌బిఐటిలో ఇన్ఫోసిస్ శిక్షణా తరగతులు

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 18, ప్రభాత వార్త:



ఐ.సి.టి. అకాడమీ, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సంయుక్తంగా తమ కళాశాల విద్యార్థులకు పైథాన్ వెబ్ డెవలప్‌మెంట్ పై 15 రోజుల శిక్షణా తరగతులను ప్రారంభించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సి.యస్.ఆర్.) ద్వారా ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఈ శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మట్లాడుతూ సాఫ్ట్ వేర్ రంగంలో పైథాన్‌కు ఉన్న ఆదరణ దృష్ట్యా ఈ శిక్షణను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఐ.సి.టి. అకాడమీతో అవగాహనా ఒప్పందం ద్వారా ఈ శిక్షణను అందిస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. శిక్షణలో భాగంగా మొదటి 3 రోజులు సాఫ్ట్ స్కిల్స్ పై, మిగిలిన 12 రోజులు పైథాన్ వెబ్‌డెవలప్‌మెంట్ పై శిక్షణను అందిస్తారని తెలిపారు. శిక్షణ అనంతరం పరీక్షలను నిర్వహించి సర్టిఫికెట్స్ అందిస్తారని కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ , ఐ.సి.టి. అకాడమీ రిలేషన్‌షిప్ మెనేజర్ గోస్‌పాషా , అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ డాక్టర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి



**ంకామేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐ (ఎం) కామేపల్లి మండల కమిటీ సమావేశం బుధవారం కామేపల్లి మండ ల పార్టీ కార్యాలయం గుండా బిక్షమా రెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు ఇంజం నాగభూష ణం అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యద ర్శివర్గ సభ్యులు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ నిధులు కేటాయించాలని డిమాం డ్ చేశారు. బయ్యారం ఉక్కు పరిశ్రమను వెంటనే ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ కింద భూము లు కోల్పోయిన భూ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశా రు. గిరిజన ప్రాంతాల్లో రోజు రోజుకు పెరుగు తున్న నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టు కుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఉపాధ్యాయ డీఎస్సీ నిర్వహించాలని కోరారు. మండల పరిధిలో పోడు భూములు, సాగులో ఉన్న పంచరాయి భూములకు తక్షణమే హక్కులు కల్పించాలని ఆయన ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీనివాస్, మండల నాయకులు కిన్నెర రామచంద్రయ్య, ఉప్పరి సూర్యనారాయణ, అడపా ఉపేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్పిల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**



హైదరాబాదులో ఈనెల 22వ తేదీన జరిగే సిఆర్పిల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని సి ఆర్ పి యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పాండ్యా నాగేశ్వరరావు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ ముగ్ధ భవన్, మినర్వా హోటల్ దగ్గర హిమైత్ నగర్ యందు ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నెల్లికంటి సత్యం, శాసనమండలి సభ్యులు కామ్రేడ్ పల్లా వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సిపిఐ జాతీయ నాయకులు కలవేణ శంకర్, తెలంగాణ సెక్రటేరియట్ మెంబర్ ఎస్ బాలరాజు, ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎం. నరసింహారావు, ఏఐటీయూసీ తెలంగాణ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ పాల్గొంటారు. విద్యా వ్యవస్థలో సుదీర్ఘంగా ఉన్న సిఆర్పిల సమస్యల పరిష్కారం కోసం వేదికను ఏర్పాటు చేసుకొని ఏఐటీయూసీ అనుబంధ సంఘముగా ముందుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సమ్మేళనం అత్యంత కీలకం కావున తెలంగాణ రాష్ట్రంలోని క్లస్టర్ ,రిసోర్స్ పర్సన్ అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని చేయాలని కోరారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆలేరు విద్యార్థులు

**ఆలేరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

ఆలేరు పట్టణంలోని జేఎంజే స్కూల్ కు చెందిన బాలురు బాలికల జట్టు నిజాంబాద్ లో జరుగుతున్న సీఎం కప్ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికైంది .వీరికి పాఠశాల మార్గదర్శకత్వం వహిస్తూ క్రీడాకారులను ఉత్తేజపరిచి పోటీలకు తీసుకెళ్లారు రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

# విద్యార్థులు లక్ష్యం కోసం శ్రమించాలి

**. ఏన్కూరు,ఫిబ్రవరి 18, ప్రభాత వార్త**

:విద్యార్థులు లక్ష్యం కోసం శ్రమించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ మీటకోటి సింహాచలం అన్నారు ఏన్కూరులోని ప్ర భుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్స రం జూనియర్ విద్యార్థులు.. ద్వితీయ సంవత్స రం సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావే శాన్ని ఏర్పా టు చేశారు. ప్రిన్సిపాల్ సింహాచలం మాట్లాడుతూ..ఇంటర్మీ డియట్ విద్యార్థికి కీలక దశని..అందు వలన చదువుపై దృష్టి సారించి మంచి మార్కులు సాధించి..భవిష్యత్తు లక్ష్యం





కోసం కృషి చేయాలని ఆయన సూ చించారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన అన్నారు. పరీక్షలకు భయపడకుండా విద్యా ర్థులు చక్కగా చదివి మంచి మార్కులు సాధించాలని ఆయన కోరారు. ప్రతి విద్యార్థి తమ గ్రామాలలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని ఆయన కోరారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలని..కష్టపడి కాదని ఆయన అన్నారు. చదువుతో ఉత్తమ ప్రతిభ కన బరిస్తే ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని ఆయన అన్నారు. విద్యార్థిని..విద్యా ర్థులు సెల్ ఫోన్లకు..టీవీలకు దూరంగా ఉండేటట్లు తల్లిదండ్రులు చూడాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు జీవితంలో రాణించాలంటే విద్యార్థులు భయా న్ని వీడి ముందుకు సాగాలని..విద్యార్థులు ముఖ్యంగా ప్రతి చిన్న విషయాన్ని భయం ఆందోళనకు గురై అగాయిత్యాలకు పాల్పడవద్దని అన్నారు. ప్రభుత్వం..ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వం విద్యాసంస్థల్లో మెరుగై న వసతులు కల్పిస్తూ నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందని విద్యా ర్థులు సద్వి నియోగం చేసుకొని..ఉన్నత విద్యను అభ్యసిం చాలని కో రారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి..జిల్లా స్థాయిలో సత్తా చాటి.. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు.. జన్మనిచ్చిన తల్లిదండ్రు లకు..అధ్యాపకుల కు..విద్యతో పాటు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అన్నారు. నేటిసమాజంలో విద్యతోనే గుర్తింపు హోదా లభిస్తుందని ఆయన తెలిపారు. చదువుకునే రోజుల్లోనే విద్యార్థుల తమ జీవితాలను ఎలా తీర్చిదిద్దుకోవాలో ఆలోచించి అందుకు తగినట్లు నిర్ణయాలు ఆయన అన్నారు. ఇంటర్ దశ నుం చే భవిష్యత్తు కోసం..స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలనిఅన్నా రు. చదువులో నిరంతర కృషి..పట్టుదల ఉంటేనే..ఉన్నత శిఖరాలను అధిరో హించడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. విద్యార్థి జీవితంలో క్రమ శి క్షణ.. ఉపాధ్యాయుల మార్గదర్శకాలను పాటించడం అత్యంత ముఖ్యం మని ఇంటర్ తర్వాత ఉన్నత చదువులపై దృష్టి పెట్టి..కెరేర్ లో స్థిరపడాలని ఆయ న సూచించారు. తరగతి గదిలో అధ్యాపకులు బోధించిన విషయాలు విద్యా ర్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపు తుందని అన్నారు. తల్లిదం డ్రులు నిర్దేశించినటు వంటి ఆశయాలను..విద్యార్థులు సరియైన క్రమంలో ప యనించి వాటిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలని ఆయన సూచించా రు. ఎంతోమంది మహానుభావులు వారి ఉపాధ్యా యుల మార్గాలను పాటించి..అవలంబించిన విధానాలను చాలా బాగా అమలు పరిచి ఉత్తమముగా ఉండాలని తెలిపారు. విద్యార్థులకు కళాశాలలో చదువుకున్న రోజు లు చాలా మధుర జ్ఞాపకాలను మిగులుస్తాయని ఆయన అన్నారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నా యి. ఈ వేడుకల్లో విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ.. బసవమ్మ చారిటబు ల్ ట్రస్ట్ ప్రతినిధి కోటేశ్వరరావు, అధ్యాపకులు సుందర్, కృష్ణ ప్రసాద్, బాబులాల్, వి జయలక్ష్మి, రామారావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీ నరసిం హారావు, రమాదేవి, కిషో ర్ బాబు, రాజన్న, సాంబశివరావు, నవీన్, కవిత బోధనేతర సిబ్బ ంది లావణ్య, సుహాసిని, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**దమ్మపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

మండలంలోని గండుగుపల్లి క్యాంప్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి షాదీ ముబారక్‌పథకం కింద మండలంలోని లబ్దిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అందజేశారు. బుధవారం నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాల అమ్మాయిల పెళ్లిళ్లకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వ అందిస్తున్న ఈ పథకం ఎంతో ఉపయోగమని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబంప్రభుత్వ పథకాల ప్రయోజనాన్ని పొందాలని, ఎవరూ మధ్యవర్తుల మాటలు వినకుండ నేరుగా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. దమ్మపేట మండలంల ప్రతి గ్రామానికి అభివృద్ధి సంక్షేమం చేరేలా తాను కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి, తహశీల్దార్ రామ్ నరేష్, ఆరఐలు సోయం బిక్షమయ్య, వంకా వీరస్వామి, జూనియర్ అసిస్టెంట్ ఎస్‌డి అలీ, జలీల్ పాషా, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న చైర్మన్

**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట మున్సిపాలిటీ చైర్మన్ దంపతులు బుధవారం పట్టణంలోనికోనేటి బజార్‌లో వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇటీవల చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారంచేసిన జూపల్లి శశికళ, జూపల్లి రమేష్‌బాబు దంపతులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

## నేడు పేటలో పర్యటించనున్న ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేడు అనగా గురువారం అశ్వారావుపేటలోపర్యటించనున్నారు. ఈ మేరకు అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని లబ్దిదారులకు మంజూరి కాబడిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. కావున అశ్వారావుపేట మున్సిపాలిటీ నూతన పాలకవర్గం, కాంగ్రెస్ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని క్యాంప్ కార్యాలయ సిబ్బంది కోరారు.

## పార్టీలు కాదు ప్రజాసేవ ముఖ్యం :ఎమ్మెల్యే జారె

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**



పార్టీలు కాదు ప్రజాసేవ ముఖ్యమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. బుధవారం గండిగురివల్లిలోని క్యాంపు కార్యాలయంలో అశ్వారావుపేట మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ డేరంగుల ప్రసాద్ ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. తన విజయానికి కృషిచేసిన ఎమ్మెల్యే జారె కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు ఆరేపల్లి కిరణ్ బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలు ముఖ్యం కాదని ప్రజాసేవ ముఖ్యమని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి కి కృషి చేయాలని వారికి సూచించారు.

# విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

**మేడ శంకరయ్య సుశీలమ్మ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం**

**విప్పలమడక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తా**

**వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్**



**వైరా రూరల్ ఫిబ్రవరి 18 ప్రభాతవార్త**

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ అన్నారు. వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సుమారు రూ. 15 వేల విలువచే సే షూలు, సాక్సులు, బెల్టు, ట్రైలూ, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు వాటిని అంద చేశారు. అనంతరం కట్ల సంతోష్ మాట్లాడుతూ విప్పలమడక గ్రామానికి తమ కుటుంబానికి 30 ఏళ్లగా అవినాభావ సంబంధం ఉందని చెప్పారు. తమ వ్యాపార కార్యకలాపాలకు విప్పలమడక గ్రామం కీలకంగా ఉండేదని పేర్కొన్నారు. మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలో ప్రశంసనీయమని కొనియాడారు. విప్పలమడక గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. గత సర్పంచ్ ఎన్నికల్లో మంచి పాలకవర్గాన్ని ఎన్నుకోవడంతోనే విప్పలమడక గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెండు నెలల కాలంలోనే మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ విప్పలమడక గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సామాజిక సంస్థలు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భువనేశ్వరరావు మాట్లాడుతూ మేడా శంకరయ్య సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ స్ఫూర్తితో తన తల్లి పేరుతో పోతినేని సరోజని చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ నూతన ట్రస్ట్ ఆధ్వర్యంలో విప్పలమాడక గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బూర్గులూర్థమ్మ, మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, గ్రామ కార్యదర్శి కాంపల్లి ధనమ్మ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు దొంతెబోయిన సత్యనారాయణ, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, గరిడేపల్లి శ్రీనివాసరావు, కాశీ మాల సామేలు, బూర్గనందిని పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్ తో గేదె మృతి

**పినపాక,ప్రభాత వార్త,పిబ్రవరి 18.**

విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన ఘటన మండలంలో బుధవారం చోటుచేసుకుంది.ఏడూళ్ల బయ్యారం పంచాయతీలోని కొత్తరెడ్డిపాలెం గ్రామనికి చెందిన తుమ్మ సంజీవ రెడ్డి గేదే మేతకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్లె సమయంలో ప్రధాన రహదారి పక్కన గల కరెంట్ ట్రాన్ఫారం ఎర్తు తగలడంతో గెద అక్కడికక్కడే మృతి చెందింది.మృతి చెందిన గేదె విలువ సుమారు లక్ష ఇరవై వేల రూపాయలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.గతంలో ఇదే ప్రాంతంలో ఆరు గేదెలు చనిపోయినట్లు రైతులు తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ స్థంబాల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# పెండ్లి పత్రికల స్థానంలో.. సోషల్ మీడియాలో ఆహ్వానాలు !!

**గ్రూపులో ఫ్రీ వెడ్డింగ్ వీడియోలు..**

**ఫోటోలతో ఆహ్వానం మెసేజ్.**

**సంప్రదాయం కోసం నామమాత్రంగా**

**కొన్ని కార్డులు ప్రింటింగ్..**

**గతంలో ఒక్కో పెండ్లికి వేల**

**సంఖ్యలో కార్డులు..**

**నేడు వందల్లోనే..**

**అన్ని శుభకార్యాల ఆహ్వానాలకు**

**వేదికగా సోషల్ మీడియా.**

**ఏన్కూరు,ఫిబ్రవరి 18, ప్రభాత వార్త :**

మేళ తాళాల మధ్య..బంధువుల ఇండ్లకు తిరుగుతూ నుదిట బొట్టుపెట్టి..ది ద్ది పెండ్లి పత్రికలు పంచిన కాలం కనుమరుగయింది..ఇంట్లో ఎవరు లేకుంటే గుమ్మానికి బొట్టు పెట్టి..పెండ్లి పత్రికను తలుపులకు పెట్టిన రోజులు చెరిగిపో యాయి.దూరపు ఊర్లలో ఉన్న చుట్టాలకు చాకలికి కార్డు లిచ్చి పంపే ఆనవా యితీ కొన్ని ప్రాంతాలలోనే కనిపిస్తుంది.చాలా చోట్ల మారుతున్న కాలం..పెరు గుతున్న సాంకేతిక పరిజ్ఞానం..కారణంగా పాత సంప్రదాయానికి స్వస్తి పలు కుతున్నారు.పెండ్లి పత్రికలు పంచే సంస్కృతి కాలగర్భంలో కలిసి పోతుంది. వాట్సప్..ఇన్ స్టా పెండ్లీళ్లు..ఇతర శుభ కార్యాల ఆహ్వానాలకు వేదికలు అవుతున్నాయి.మా ఇంట్లో మా కూతురు..కొడుకు పెండ్లి..మీరు మీ కుటుంబ సమేతంగా తప్పని సరిగా హాజరు కావాలి..పెండ్లి పత్రికలో తేదీ పెట్టుకోండి.. అంటు ఆప్యాయతంగా ఆదరించే పెండ్లి పత్రికల పలకరింపు మారింది.మా రుతున్న కాలంతో పాటు ప్రజలు మారుతున్న పెండ్లి పత్రికల స్థానంలో..సోన్ షల్ మీడియాను ఆదరిస్తూ..ఆహ్వానాలు పంపుతున్నారు. దీంతో వాట్సప్..ఇ స్ట్రా పెండ్లిళ్ల ఇతర శుభకార్యాల ఆహ్వానాలకు వేదికలవుతున్నాయి.. ఒక ప్పుడు మేళతా ళాలతో బంధువుల ఇండ్లకు తిరుగుతూ..బొట్టు పెట్టి పెండ్లి ఆహ్వాన పత్రికను అందజేసి పిలిచేవారు.పత్రిక తీసుకొని వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకుంటే గుమ్మానికి బొట్టు పెట్టి..పెళ్లి పత్రికను తలుపులకు పె ట్టేవారు.దూరం గా ఉన్న ఊర్లలో ఉన్న బంధువులకు కార్డులు పంపాలంటే ర జకులతో పంపిణీ చేయించేవారు.ఈ ఆనవాయితీ కొన్ని ప్రాంతాలలో ఇప్పటి కీ కొనసాగుతు న్న..చాలా చోట్ల మారుతున్న కాలం..పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం కార ణంగా పాత సంప్రదాయానికి స్వస్తి పలుకుతున్నారు.గతంలో ఒక్కో పెండ్లికి వేల సంఖ్యలో కార్డులు ప్రింట్ చేయించినా కుటుంబాలు ఇప్పు డు నామ మాత్రంగా వందలలోనే కార్డులు ప్రింట్ వేయిస్తున్నారు.ప్రింట్ చేయి న్చిన కొద్ది పాటి కార్డులను సోషల్ మీడియాలో గ్రూపులు ఏర్పాటు చేసి..బం ధువులను..స్నేహితులను ఆహ్వానిస్తున్నారు.దీంతో డబ్బు..సమయం రెండు ఆదా అవుతూ చెప్పాలనుకున్న విషయం సోషల్ మీడియా వేదికగా చెప్పేస్తు న్నారు..పెండ్లి తో పాటు చిన్నచిన్న శుభకార్యాల ఆహ్వానాలకు సోషల్ మీడి యా వేదికగా మారుతున్నది.పిల్లల పుట్టినరోజు వేడుకలు..పట్టు పంచెలు..ఓ నీలు..పదవి స్వీకరణ..విరమణ..ఇలాప్రతి ఫంక్షన్ కు ఆహ్వానం వాట్సప్లో చే రవేస్తుండగా..సోషల్ మీడియా రాకముందు ఓ వెలుగు వెలిగిన ప్రింటింగ్ ప్రెస్ లు వెలవెలబోతున్నాయి.

**పెళ్లి కార్డు పిలుపు ఇలా..**

సోషల్ మీడియా ప్రభావం లేనప్పుడు..పెండ్లి పత్రికలపై శ్రీ సీతారాముల ఫో టోలు తప్పనిసరిగా ఉండేవి.ఇందులో సీతాదేవి వరమాలతో సిగ్గు లోలుకు తూ నిలబడితే..రాముడు కోదండధీరుడై ఓర చూపులతో సీతాదేవిని చూ స్తుండేవారు.క్రమంగా వీరి స్థానములో వధూవరులు వచ్చి చేరడంతో పాటు.. పెండ్లి కార్డులు ప్రింటింగ్ ప్రెస్ ల నుంచి ఫోటో స్టూడియోలకు మారాయి.పెం డ్లి ఆహ్వాన పత్రికల రూపం పోయి..ఫోటోలు రూపంలో రావడం మొదలై ఇం టింటి తిరిగి ఆహ్వానం పలికే రోజు నుంచి వాట్సప్..ఇన్ స్టా..మెయిల్ రూ పంలో ఆహ్వానాలు అందే రోజులు వచ్చాయి.ఫోన్ లో వాట్సాప్ ఓపెన్ చేయ గానే వధూవరుల పేర్లు..ఫోటోలతో పాటు సినిమా పాటల బ్యాక్ గ్రౌండ్ మ్యూ జిక్ తో పెండ్లి తేదీ..స్థలము వీడియో రూపంలో వచ్చేస్తున్నది.సమయం లేక పోవడంతో అందరినీ వ్యక్తి గతంగా కలవలేక పోతున్నాము..ఇదే ఆహ్వానం గా భావించండి..తేదీ సేవ్ చేసుకోండి..అంటూ చిన్న వీడియోలలో అన్ని విష యాలు చెప్పేస్తున్నారు.



**వాట్సప్ గ్రూపులో పెండ్లి సందడి..**

బ్రాహ్మణులు లగ్న పత్రిక రాసింది మొదలు.. పెండ్లి సందడి మొత్తం వాట్సప్ గ్రూపుల్లో చక్కర్ల కొడుతున్నది.మెహందీ..సంగీత్..మంగళ స్నానాలు.. పెం డ్లి..డిన్నర్ ఫంక్షన్ ఇలా ప్రతి కార్యక్రమానికి వాట్సపే వేదికగా మారుతుంది. పెండ్లి జరుగుతున్న ఇంటి వారి పేరుతో ప్రత్యేకంగా వాట్సప్ గ్రూపు తయారు చేసి బంధువుల ఫోన్ నెంబర్లు అందులో చేర్చి పెళ్లి సందడి పూర్తి ఫోటోలు.. వీడియోలు పోస్ట్ చేస్తూ పెండ్లి వేడుకలకు మరింత ఆనందాన్ని జోడిస్తున్నా రు.

**నెలరోజుల ముందే నుంచే కార్డుల పంపిణీ.**

**రామచందర్ రావు.విశ్రాంతి ఉద్యోగి**

ఏన్కూరు. గతంలో పెండ్లిలకు నెలరోజుల ముందు నుంచే ఆహ్వాన పత్రికలను పంచే వాళ్లం..కానీ సోషల్ మీడియా వాడకం పెరిగిన తర్వాత.. పరిస్థితి పూర్తిగామారింది.ఎక్కడికైనా ఎంత దూరంలో ఉన్నవారికైనా క్షణాలలో ఆహ్వాన పత్రికలను పంపుతున్నాము.పెళ్లి తేదీ పెట్టుకున్న రోజు నుంచి పెండ్లి ముగిసే వరకు ఆ సందడి మాటల్లో చెప్పలేనిది.ఎవరికైనా పత్రిక ఇవ్వడం మర్చిపోతామనే నెల ముందే వారి పేర్లు వరుసగా రాసుకొని వెళ్లే వాళ్లము.ఇప్పుడు ఎవరి పేరైనా మరిచిన క్షణాలలో సైలెంట్ గా వాట్సాప్ లో కార్డులు పంపే రోజులు వచ్చాయి.వేల సంఖ్యల నుంచి వందల్లోకి కార్డులు ప్రింటింగ్.

రమేష్.ప్రింటింగ్ ప్రెస్ నిర్వహకులు ఏన్కూరు. కొన్ని ఏండ్లుగా సోషల్ మీడియా వాడకం బాగా పెరిగింది.దీంతో పెండ్లిళ్లకు కా ర్డులను ప్రింట్ చేయించే వారి సంఖ్య కూడా తగ్గింది.చాలా మంది ఫ్రీ వెడ్డింగ్ షూట్ మొదలుకొని పెండ్లి పత్రికలను సైతం ఫోటో స్టూడియోలోనే ప్రింట్ చే యిస్తున్నారు.దీంతో తమ లాంటి ప్రింటింగ్ ప్రెస్ వాళ్లకు పని లేకుండా పోయి న్ది.గతంలో రెండు వేల పత్రికలను ప్రింట్ చేయించిన వారు ఇప్పుడు రెండు వందలు పత్రికలతోనే సరిపెడుతున్నారు.గృహప్రవేశాలు..పుట్టినరోజు వేడుకలు..పుట్టుపంచెలు..ఇలా ప్రతి శుభకార్యము గతంలో పత్రికల రూపంలో ఉం డేది.కానీ ఇప్పుడు అన్ని ఆహ్వానాలకు వాట్సప్ వేదికైంది.

# ఇందిరమ్మ పాలనలోనే నిరుపేదలు అభివృద్ధి...

**- 2 కోట్ల విలువైన కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే....**

**సత్తుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**





ఇందిరమ్మ పాలనలోనే అర్హులైన నిరుపేదలందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానందు అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సత్తుపల్లి, ఏంసూరు, తల్లాడ, మండలాలకు చెందిన దాదాపు 200 మందికి, రెండు కోట్ల రూపాయలు విలువైన కళ్యాణ్ లక్ష్మి ్మ, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ద్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగాఉన్నప్పటికీఎన్నికల ముందు చేసిన వాగ్దానాలన్నీ దశలవారీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని ఆమె అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం లో చేయలేనటువంటి పనులు రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలోనియోజకవర్గంలో కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి సంక్షేమ పథకాలు చేయటం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. పేదవాడు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నా సొంతింటి కల ఇందిరమ్మ పాలనలో నెరవేరిందని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు పేదలకు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేననిఎమ్మెల్యే అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం, మహిళకు వడ్డీ లేని రుణాలు, రైతులకు సన్నాలకు 500 రూపాయలు బోనస్, వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు ఇలా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ పాలనని ప్రజలు ఆశీర్వదించి ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని రేపు జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కూడా అత్యధిక స్థానాలు గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ లబ్ధి దారులను కోరారు. సత్తుపల్లి పట్టణం మండలంలో, 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు కింద 30 లక్షల పదివేల 116 రూపాయలు, ఏంసూరూ మండలంలో 55 మంది కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, లబ్ధిదారులకు 55 లక్షల 6000 రూపాయలు, 35 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 12, లక్షల58 వేల 500 రూపాయల, తల్లాడ మండలంలో 95 మందికి కళ్యాణ్ లక్షి ్మ, షాది ముబారక్, పథకాల కింద 95 లక్షల పదకొండు వేల విలువైన చెక్కులను 61 మందికి ముఖ్యమంత్రి సహాయని కింద 16 లక్షల26,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి చేతులుమీదుగాలబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారులు కుందూరులక్ష్మి, మాణిక్యాలరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా బేగం కమల్షా, బొంతు సుమలత వేణు, పలువురు కౌన్సిలర్స్ ,మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, కాసర చంద్రశేఖర్ రెడ్డి, గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల కృష్ణయ్య, చల్లగుండ్ల నరసింహారావు, అధికారులు అనధికారులు లబ్ధిదారులు హాజరైన వారిలో ఉన్నారు.

## రైతులకు రాయితీపై ఉత్పాదకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...

**సత్తుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**

జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా సత్తుపల్లి ఏం సూర్ మండలాల్లోని ఎంపిక చేసిన గ్రామాల్లో రైతులకు రాయితీపై ఉత్పాద కాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా బుధవారం అంద చేయడం జరిగింది. సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామం, ఏంసూరు మండలం అడిసర్లపాడు గ్రామానికి చెందిన వరి పంట సాగు చేస్తున్న రైతులకు రాయితీపై ఈ ఉత్పాద కాలనీ ఎమ్మెల్యే క్యాంప్కార్యాలయంలో పై గ్రామాల రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ,వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా బేగం కమల్షా, బొంతు సుమలత వేణు,




ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తాహాసిల్దార్ కుందూరు లక్షి ్మ,మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, కాసర చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ ఫక్రుద్దీన్, గాదె చెన్నారావు, వ్యవసాయ శాఖ అధికారులు వై శ్రీనివాసరావు, రామ్మోహన్రావు, రైతులు హాజరైన వారిలో ఉన్నారు.

## మున్సిపల్ చైర్మన్లను అభినందించిన మంత్రి తుమ్మల...

**సత్తుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తుపల్లి కల్లూరు రెండు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి చైర్మన్ పీఠాలు దక్కించుకుంది. పై రెండు మున్సిపాలిటీల్లోని నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా బేగం కమల్ షా, బొంతు సుమలత వేణు, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ,వైస్ చైర్ పర్సన్ మోహన్ నాయక్, కోటేశ్వరి లను, తోపాటు ఎన్నికైన కౌన్సిలర్లను, పట్టణంలోని కాకర్లపల్లి రోడ్ లో ఉన్న సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు స్వగృహం వద్ద రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం పై రెండు మున్సిపాలిటీ పాలకవర్గాల సభ్యులందరినీ అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరద చౌదరి,





జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామచంద్రరావు ,మండల పార్టీ అధ్యక్షులు, శివ వేణు, కాసర చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ ప్రముఖులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుండ్ల కృష్ణయ్య, గాదే చెన్నారావు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

**- గాదేసత్యం కినివాళులర్పించిన మంత్రి...**

మాజీ జడ్పిటిసి, సీనియర్ నాయకులు, మంత్రి తుమ్మలకు అత్యంత సన్నిహితుడు, స్వర్గీయ గాదే సత్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కాకర్లపల్లి రోడ్ లోని ఆయన స్వగృహంలో బుధవారం జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. గాదేసత్యంతో 40 ఏళ్ల గా ఆయనతో కలిసి నడిచిన వేళలు, ఉన్న రాజకీయ అనుబంధం, సన్నిహితం, గతాన్ని నెమరు వేసుకుంటూ మంత్రి తుమ్మల గుర్తు చేసుకున్నారు.




## బీటెక్ ఫైనల్ ఫలితాల్లో "సాయిస్ఫూర్తి" అగ్రస్థానం...

**- ఉమ్మడి జిల్లాలో చరిత్ర సృష్టించిన సాయిస్ఫూర్తి కళాశాల..**

**సత్తుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :**



బీటెక్ నాలుగో సంవత్సరం పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని బి గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చెందిన విద్యార్థిని విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఈ ఫలితాల్లో కళాశాల పేరును మరోసారి నిలబెట్టారు. హైదరాబాద్ జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ (జేఎన్టీయూ) బుధవారం ప్రకటించిన బీటెక్ ఫైనల్ ఇయర్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాయిస్ఫూర్తి కళాశాల ఘనతను మరోసారి పునరావృతం చేశారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి ఈ దిగువ తెలిపిన విద్యార్థిని విద్యార్థులు బ్రాంచీల వారీగా సాధించిన ఫలితాలు బుధవారం పత్రికలకు వెల్లడించారు.త్రిబుల్ (ఈ ఈ ఈ) బ్రాంచ్లో షేక్ రహమత్ పాషా 86 ఫస్ట్, కొర్ర వెంకట నరసింహారావు 84.5 సెకండ్, మందలోజు మేఘన 84.5 థర్డ్, కనపర్తి గోపీచంద్ 83.5 శాతం థర్డ్ మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్లో, మోరంపూడి హేమంత్ 77 ఫస్ట్, గంధం రామకృష్ణ 76.5 సెకండ్, ఈసీఈ బ్రాంచ్ లో, మానికల సాయికిరణ్ 86.5 ఫస్ట్, తొర్లపాటి రమ్య 80 సెకండ్, నల్లకోపు శ్రీవిద్య 83.5 థర్డ్, పామర్తి కావ్య 83.5 థర్డ్, సానం ప్రవల్లిక 83.5 థర్డ్,సిఎస్సి బ్రాంచ్లో... చార గుండ్ల వెంకట సాయి అమృత వాగ్దేవి 93.5 ఫస్ట్, ఇటికల లక్షి ్మ 90.5 సెకండ్, తడికి మల్ల పుష్పలత 89 థర్డ్, సిఎస్ఎం(సి ఎస్ సి, (ఏఐ అండ్ ఎంఎల్) విభాగంలో కర్నాటి భవ్య 87.5 శాతం పప్పులను నగేమ్ శివకుమార్ 86 సెకండ్, చిరుమామిళ్ల వర్షిని 85 శాతం థర్డ్, నారాయణ వరపు తేజశ్రీ 85 థర్డ్, పధిర భార్గవి 85 శాతం థర్డ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ విభాగంలో...పందేటి తేజశ్రీ 88.5 ఫస్ట్, అడపా భరణి 85.5 సెకండ్, చిన్ను సాయి మైథిలి 85.5 శాతం సెకండ్, సెన్ను లహరి 84 శాతం థర్డ్, జంగా గేయ నైశిత రెడ్డి 84 థర్డ్, పారేపల్లి శ్రీవిద్య 84 థర్డ్, సెమిస్టర్ గ్రేట్ పాయింట్ ఆవరేజ్ తో బ్రాంచ్లు వారిగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని దాసరి ప్రభాకర్ రెడ్డి వివరించారు. బీటెక్ ఫైనల్ పరీకల్లోవిద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త, హెట్రో డ్రగ్ అధినేత, రాజ్యసభ సభ్యులు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథ రెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ శ్రీమతి బండి అన్విదా, వర్సవలుగా మాట్లాడుతూఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థి విద్యార్థులకృషిఅభినందనీయమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఊటుకూరు శేష రత్న కుమారి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ యాకోబు, కళాశాల కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ పాముల శేఖర్ బాబు, అన్ని ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు మొదలగు వారు విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# ఎస్జీటీ పోస్టుల కన్వర్షన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలి

**నేలకొండపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్, పిఈటి పోస్టుల భర్తీ కోసం 2,325 కీలకమైన ఎస్జీటీ పోస్టులను ఉన్నత పాఠశాలలకు కన్వర్షన్ చేయడానికి విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి పంపనున్న ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని టి.పి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదనలను టి.పి.టి.ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు టిపిటిఎఫ్ నేలకొండపల్లి మండల సబ్ కమిటీ సమావేశం ఆ సంఘం మండల అధ్యక్షులు టి.గోవిందరావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో టి.పి.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల అభివృద్ధి పేరుతో ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం



చేయడం విద్యా పునాదులను బలహీనపరచడమేనని ఆయన ఆరోపించారు. దీని వలన గ్రామీణ స్థాయిలో పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే అవకాశం ఉండదని అన్నారు. భవిష్యత్తులో ప్రాథమిక పాఠశాలను మూసివేయాలనే ప్రమాదకరమైన ఆలోచనను ప్రభుత్వం విరమింప చేసుకోవాలని ఆయన హెచ్చరించారు. జీవో. ఎంఎస్. నెంబర్ 25ను వెంటనే సవరించి ప్రాథమిక పాఠశాలలో 20 మంది విద్యార్థులను ఉన్న చోట ఇద్దరు ఉపాధ్యాయులను, 30 మంది విద్యార్థులు ఉన్నచోట ముగ్గురు ఉపాధ్యాయులను, 30కి పైగా విద్యార్థులు ఉన్నటువంటి ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించి ప్రాథమిక పాఠశాలను బలోపేతం చేస్తే భవిష్యత్తులో ప్రాథమిక పాఠశాలలు పేద పిల్లలకు అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఉద్యోగస్తుల హెల్త్ స్కీమును ప్రజలలో భాగస్వామ్యమైన ఉద్యోగస్తులకు నగదు రహిత కార్పోరేట్ వైద్యాన్ని అందించాలని, ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని, పెండింగ్ లో ఉన్న 5 డీఏలను, పీఆర్సీ ని ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టి.పి.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.రామారావు, సబ్ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, చిన్న, రవి, గణేష్ , జ్యోతి భాగ్యలక్ష్మి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ఎస్ఎస్ యువజన ఉత్సవాలలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు




**నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

2026 జిల్లా స్థాయి ఎన్ఎస్ఎస్ యువజన ఉత్సవాలలో భాగంగా ఇటీవల ఖమ్మం నగరంలో జరిగిన పోటీలలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. పలు విభాగాలలో విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారని ఆ కళాశా ల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి బుధవారం స్థానిక విలేకరులు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించారు. పోటీలలో భాగంగా దేశభక్తి కవిత్వ రచనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని ఎస్.కె. రిజ్వానా(బీఎస్సి ఎమ్ పిసీఎస్ ద్వితీయ సంవత్సరం) మొదటి బహుమతిని గెలుపొందారు. డప్పు వాయిద్యంలో బీఎస్సీ బిజెడ్సి విద్యార్థి ఎమ్.ఉపేందర్ ద్వితీయ స్థానంలో నిలిచారు. పాటల పోటీ(సోలో) లో బి.కాం విద్యార్థిని పి.దుర్గాభవాని ద్వితీయ స్థానంలో గెలుపొందారు. అదేవిధంగా బృంద నృత్య ప్రదర్శనలో కళాశాలకు చెందిన విద్యార్థినులు వై.లిఖిత, బి.రోజా, ఎం.మోనిక, జి.గాయత్రి జి.త్రివేణి, ఆర్. శిరీష, జి.వేణులు అద్భుతమైన ప్రతిభ కననపరిచి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వర్ రెడ్డి, అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## సంపూర్ణమైన భక్తితోనే భగవంతుని అనుగ్రహం ప్రవచనకర్తలకు ఘన సన్మానం



**కామేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**

సంపూర్ణమైన భక్తితో ఆరాధిస్తే భగవంతు ని అనుగ్రహం పొందగలుగుతామని ప్రముఖ ప్రవచనకర్తలు భక్తులకు వివరించారు. అవధూతేంద్ర సరస్వతి స్వామి మందిర 31వ,వార్షికోత్సవం సందర్భంగా కామేపల్లిలో జరుగుతున్న హరే రామ నామ సంకీర్తన సప్తహంలో భాగంగా ప్రముఖ ప్రవచనకర్తలు తేజశ్రీ, కృష్ణమూ ర్తి,శ్రీనివాస రామానుజ దాసు, పోరండ్ల నెహ్రూ తదితరులు భక్తులను ఉద్దేశించి ప్రవచనం చేశారు. బుధవారం వారు ప్రసంగిస్తూ భక్తులు భగవంతుని పొందటానికి మనకు 9 భక్తి మార్గాలు ఉన్నట్లు భాగవతం చెప్తుందని దీనిలో శ్రవణం కీర్తనం స్మరణం పాద సేవ అర్చ నం వందనం దాస్యం సత్యం ఆత్మ నివే దన వంటి మార్గాలు ఉన్నాయని వాటి లో కీర్తన ద్వారా రామదాసు అన్నమయ్య త్యాగరాజు తులసీదాసు నిరాబాయి వంటి మహానుభావులు కీర్తనలు చేస్తూ అనుగ్రహం పొందగలిగారని వివరించారు. అనునిత్యం మానవుడు సన్మార్గంలో నడవాలంటే సనాతన ధర్మాన్ని పాటిస్తూ భగవన్నామస్మరణ ద్వారా భగవంతుని పొందగల వచ్చు అని వివరించారు. సున్నితమైన ధర్మ విషయాలు భక్తులకు అనుగ్రహ భాషనా చేశారు. ఈ సందర్భం గా అవధూతేంద్ర భక్త మండలి అధ్యక్షు లు గొట్టుపర్తి శివాజీ, భక్త మండలి సభ్యు లు ప్రవచనకర్తలను ఘనంగా సన్మానిం చ

## వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ కు ఘన సత్కారం



**వైరా టౌన్ ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ను తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. టి డి పి కార్యాలయం లో చైర్ పర్సన్ ,లయన్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ ను ఆ పార్టీ సత్కరించింది. అనంతరం డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ మున్సిపాలిటీ లో పారదర్శకమైన పాలనకు శాయశక్తులా కృషి చేస్తానని తెలుగు దేశం పార్టీ అందుకు సహకరించి సూచనలు,సలహాలు అందించాలని కోరారు. 6 వ వార్డులో కాంగ్రెస్, టి డి పి పార్టీల తో సహా అభిమానులు అందించిన సంపూర్ణ మద్దతు మరువలేనిదన్నారు. తమ కార్యాలయానికి ఆహ్వానించి సన్మానించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో లయన్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్,తెలుగుదేశం పార్టీ వైరా నియోజక వర్గ ఇంచార్జి చెరుకూరి చలపతి రావు, మండల,పట్టణ అధ్యక్షులు కిలారు సురేంద్ర, బొల్లేపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు మందడపు మధుసూదన్ రావు ,మోత్కూరు వెంకటేశ్వరరావు, మద్దినేని రామారావు, బోడేపూడి మురళీ, లయన్స్ క్లబ్ సభ్యులు తోటకూర శ్రీ కాంత్, లగడపాటి ప్రభాకర్ రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణి



**తల్లాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో 60 మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేశారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో మండలానికి చెందిన స్థానిక నాయకుల సమక్షంలో లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులు కుటుంబ సభ్యులతో పాల్గొనగా, తెలంగాణ ప్రభుత్వం లబ్దిదారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన మహాశివరాత్రి ఆదాయం రూ. 10 లక్షలు

**వైరా రూరల్ ఫిబ్రవరి 18 ప్రభాతవా**

వైరా మండలం, స్టానాలక్ష్మీపురం గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర



స్వామి వారి దేవస్థానంలో 2026 మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల నుండి వచ్చిన ఆదాయ వివరాలను ఆలయ కమిటీ బుధవారం వెల్లడించింది. ఈ ఏడాది స్వామివారికి వివిధ సేవల ద్వారా మొత్తం రూ. 10,07,596 (పది లక్షల ఏడు వేల ఐదు వందల తొంబై ఆరు రూపాయిలు) ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది (2025) వచ్చిన రూ. 9,43,564 ఆదాయంతో పోలిస్తే, ఈ ఏడాది రూ. 64,032 అదనపు ఆదాయం లభించిందని వారు పేర్కొన్నారు.

## ముచ్చర్లను హరిత గ్రామంగా తీర్చిదిద్దటమే లక్ష్యం: సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ

**కామేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**



పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రతిరోజూ మొక్కలకు నీళ్లు పోసి సంరక్షించాలని కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ కోరారు. బుధవారం గ్రామ నర్సరీని సందర్శించిన ఆమె, మొక్కల పెరుగుదలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నర్సరీలోని మొక్కలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసి,గ్రామా న్ని హరితవనంగా మారుస్తామని చెప్పా రు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ, ఈజీఎస్, పంచా యతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం

**తల్లాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**

తల్లాడలోని శ్రీ వేంకటేశ్వరస్వామి 23వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ గుర్రం శేషగిరిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులతో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో తులాభారం అందజేశారు. సాయంత్రం వేంకటేశ్వరస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# "పది"లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి...

**- కట్టుదిట్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలి...**

**- పరీక్షలకు ముందే అన్ని పాఠశాలల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి...**

**- విద్యార్థులందరిని ప్రభుత్వ కళాశాలతో అనుసంధానం చేయాలి**

**- చదువులో వెనుకబడిన విద్యార్థుల వివరాలు అందజేయాలి...**

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 18 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పదో తరగతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంపు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల పెంపు, పాఠశాలల్లో త్రాగునీటి, మరుగుదొడ్ల సౌకర్యాల మెరుగుదల తదితర అంశాలపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అదనపు కలెక్టరు డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి మతో కలిసి ఎంఈఓలు, ఏపీఎంలు, సంబంధిత శాఖల అధికారులతో జూమ్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణలో గణితం, సైన్స్, తెలుగు విషయాలలో విద్యార్థులు వెనుకబడినట్టు గమనించామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రీ ఫైనల్ పరీక్షల ఫలితాల ఆధారంగా చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు రెండు రోజుల్లో గుర్తించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో మహిళా సమాఖ్య సభ్యులు కూడా విద్యార్థుల



విజయంలో భాగస్వాములు కావాలని, అవసరమైతే వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు . సాయంత్రం నిర్వహించే స్టడీ అవర్స్ ను విఓఏ లు పర్యవేక్షి ంచాలని సూచించారు. ఆకాంక్షి త విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రశ్నాపత్రాలు, పాఠ్యసామగ్రిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సిద్ధం చేసి అందించాలని తెలిపారు. బాలికలతో పోలిస్తే బాలుర ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో వారి హాజరు శాతం పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి పదో తరగతి విద్యార్థిని సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలతో అనుసంధానం చేయాలని, అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాల వివరాలతో కరపత్రాలు పంపిణీ చేయాలని సూచించారు. పేద కుటుంబాల విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో చేరి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోనకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే ప్రవేశాలు పొందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేయాలని అన్నారు . పదో తరగతి పరీక్షల ప్రారంభానికి ముందే అన్ని ఉన్నత పాఠశాలల్లో త్రాగునీటి సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన వివరాలను నివేదికల రూపంలో సమర్పించాలని ఆదేశించారు. బాలికల మరుగుదొడ్లు లేని పాఠశాలలు ఏవీ ఉండకూడదని స్పష్టం చేస్తూ త్రాగునీటి, మరుగుదొడ్ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 30 సంవత్సరాల లోపు పదో తరగతి, ఇంటర్, ఐటీఐ ఉత్తీర్ణుల వివరాలు, వారు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉపాధి/వృత్తి సమాచారంతో వీఓఏ లు సమగ్ర నివేదిక రూపొందించి సమర్పించాలని సూచించారు. నిరుద్యోగ యువతను గుర్తించి వారికి నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా టెండాల్ ప్రాక్టికల్ టెస్ట్

**- ఐదు పోస్టులకు అర్హులైన ఇద్దరు హాజరు..**

**- పర్యవేక్షించిన ఏరియా అధికారులు...**

**రుద్రంపూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని మైన్ లో టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టు కోసం కొత్తగూడెం ఏరియా యాజమాన్యం ప్రాక్టికల్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టు 05 వేకెన్సీ ఉండగా అర్హత కలిగిన అభ్యర్థులు 02 (ఇద్దరు) దరఖాస్తు చేసుకున్నారు, వారి దరఖాస్తులను పరిశీలించిన తదుపరి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం బుధవారం టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పద్మావతి ఖని మైన్ నందు టెండాల్ (అండర్ గ్రౌండ్) టెస్టును కమిటీ సభ్యులచే నిర్వహించడం జరిగింది. పద్మావతి ఖని మైన్ మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్ టెండాల్ (అండర్ గ్రౌండ్) ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహణకు కావాల్సిన పరికరాలను, వసతులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఎస్ఓటు జీఎం జి.వి.కోటిరెడ్డి, కమిటీ సభ్యులు ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఎజీఎం (పర్సనల్) జీ.వి.మోహన్ రావు, ఎస్ ఈ (ఐఈడి) కే.ఆర్. నాగభూషణం తో పాటు ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్ పర్సనల్ డిపార్ట్మెంట్ సంబంధిత సిబ్బంది డి కిషోర్ కుమార్ , టెండాల్ (అండర్ గ్రౌండ్) పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు పాల్గొన్నారు.




# గుడి పక్కనే ఇనుప కొట్టు కలకలం

**పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** నెహ్రూనగర్ ప్రాంతంలోని ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఏర్పాటు చేసిన ఇనుప కొట్టు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నట్లు వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుడి పక్కనే భారీ ఇనుప వ్యాపారం కొనసాగుతుండటంతో భక్తులు, విద్యార్థులు, స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారని ప్రజలు పేర్కొన్నారు. పది అడుగుల సన్నని రోడ్డులో భారీ వాహనాలు రాకపోకలు జరపడం వల్ల స్కూల్, కాలేజీ విద్యార్థులు, గుడికి వచ్చే భక్తులకు తీవ్ర ప్రమాద పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇనుప కొట్టు నుంచి వచ్చే భారీ శబ్దాలు విద్యార్థుల చదువులకు అంతరాయం కలిగిస్తున్నాయని, ముఖ్యంగా పరీక్షల సమయంలో తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నామని తెలిపారు. అంతేకాకుండా ప్లాస్టిక్ వ్యర్థాలు, దుర్వాసన, కాలుష్యం కారణంగా పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. కొట్టులో కూర్చొనే కొంతమంది వ్యక్తులు రాకపోకలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్ల మహిళలు, భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారని చెప్పారు. గతంలో తొలగించిన ఇనుప కొట్టును మళ్లీ ప్రారంభించడం వల్ల సమస్యలు మరింత పెరిగాయని స్థానికులు పేర్కొంటున్నారు. వెంటనే ఈ ఇనుప కొట్టును తొలగించి ప్రజల భద్రత, భక్తుల సౌకర్యం, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే ఉద్యమానికి దిగాల్సి వస్తుందని నెహ్రూనగర్ వాసులు హెచ్చరిస్తున్నారు.



# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- సర్పంచ్ మందా నాగరాజు**

**- ఉపసర్పంచ్ గుండె వెంకన్న**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బూర్గం పహాడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ మంద నాగరాజు ఉపసర్పంచ్ గుండె వెంకన్న లు పేర్కొన్నారు. బూర్గం పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో డ్రైనేజీ పూడికతీత పనులను దగ్గరుండి పర్యవేక్షి ంచారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా పారిశుద్ధ్య కార్మికులచే నిత్యం కూడికతీత పనులు చేపట్టే లా చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో కనీస మౌలిక వసతులైన త్రాగునీరు, పారిశుద్ధం, విద్యుత్ సౌకర్యం విషయాలలో రాజీ పడేది లేదని పేర్కొన్నారు. గ్రామంలో మిగిలిన రహదారుల నిర్మాణాలు పక్కా డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు అందేలా పాలకవర్గ సమిష్టి నిర్ణయాలతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పనులను ఈవో ప్రభాకర్ తో పాటు పర్యవేక్షి ంచారు.